
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 24, అక్టోబర్ 2025 | 16 పేజీలు





## నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి : ఎస్పీ

**జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం**

నల్గొండ టౌన్ అక్టోబర్ 23, ప్రభాతవార్త

నల్గొండ జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు వాటిని అదుపు చేయడానికి మరింత సమర్థవంతమైన చర్యలు

2వ పేజీలో..



- నోటీసుల పంపిణీకే పరిమితమవుతున్న అధికారులు
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 843 కోట్ల ధాన్యం గయాబ్
- చేతులెత్తేస్తున్న సివిల్ సప్లై శాబోర్డులు తిప్పేస్తున్న అక్రమార్కులు
- మింగిన ధాన్యాన్ని కక్కిచ్చేదెప్పుడో...!

# కొరవడిన.. పర్యవేక్షణ

**భువనగిరి, ప్రభాతవార్త:** ఉమ్మడి నల్గొండ జిల్లాలో వెలుగుచూసిన ఈ 843 కోధ్లాన్యం మాయ కేసు రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై వ్యవస్థలోనిలోపాలను బహిర్గతం చేస్తోంది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాద్వారా రైతుల నుండి సేకరించిన ధాన్యం లారీలలోమిల్లులకు చేరిన తర్వాత కనిపించకుండా పోవడం,గోదాములలో లెక్కలు సరిపోకపోవడం, రికార్డుల్లో మాత్రంనిల్వలో ఉందని చూపించడం ,ఈ మోసం వెనుక ఉవ్యవస్థపరమైన అవినీతి పరిమాణాన్ని స్పష్టంగా చూపిస్తోంది.

## మిల్లుల్లో కనిపించని ధాన్యం

**ధాన్యం ఎక్కడ?**

జిల్లాలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలో దాదాపు 400కు పైగా రైస్ మిల్లులు ఉన్నాయి. వీటిలో చాలా మంది మిల్లర్లు ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యాన్ని నిల్వలో చూపించి, తదుపరి దశలో మార్కెట్‌లో విక్రయించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సివిల్ సప్లై శాఖ రికార్డుల ప్రకారం నిల్వలో ఉన్నట్లు చూపిన వేల టన్నుల ధాన్యం భౌతికంగా గోదాముల్లో కనిపించక పోవడం అధికారులు సైతం ధృవీకరించారు. కానీ ఇప్పటి వరకు పరిశోధన పూర్తి కాకపోవడం, విచారణ కొనసాగు తోన్నదటూ ఫైళ్ల మూసే యడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది.

**నోటీసుల పంపిణీకి పరిమితమైన అధికారులు**

2022-23 రబీ సీజన్‌లోనే

2 లో..

# సర్దుకున్న సరిహద్దు.. చెక్‌పోస్టులు

- ఫర్నిచర్ నల్లగొండకు తరలింపు
- సిబ్బంది జిల్లా కార్యాలయాలకు అటాచ్
- నాలుగేళ్ల క్రితమే ఆదేశించిన కేంద్ర ప్రభుత్వం
- ఇక మొబైల్ చెకింగ్ బృందాలతో తనిఖీలు

రవాణా శాఖ చెక్ పోస్టులపై కొంతకాలంగా విమర్శలు వస్తున్నాయి. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులు అవినీతికి నిలయాలుగా మారాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం వాటిని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఆదేశించిన కొంతసేపటికే సరిహద్దు చెక్పోస్టులన్నీ మూసివేశారు. ఎక్కడికక్కడ తాళాలు వేసి ఫర్నిచర్ జిల్లా కేంద్రాలకు తరలించారు. చెక్పోస్టుల్లో పనిచేస్తున్న సిబ్బందిని జిల్లా కార్యాలయాలకు అటాచ్ చేశారు. వసూళ్లే లక్ష్యంగా చెక్ పోస్టులు పనిచేస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ప్రభుత్వము రవాణా శాఖ అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులను తొలగించారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఇక ఆన్లైన్ విధానాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. దీనిపై గతంలోనే జీవో విడుదల చేయగా వాహనదారులకు అవగాహన కల్పించేందుకుగాను రవాణా శాఖ ఆధ్వర్యంలో తాత్కాలిక చెక్పోస్టులను నిర్వహించారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో రవాణా శాఖ

2 లో..




# ప్రజలు కోరితే.. పార్టీ స్థాపిస్తా

- ప్రజాభిప్రాయ సేకరణకే 25 నుంచి జనం బాట
- జాగృతి నేతలతో యాదాద్రి దేవాలయానికి చేరుకున్న కల్వకుంట్ల కవిత

**యాదగిరిగుట్ట అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

ప్రజలు కోరుకుంటే తప్పక రాజకీయ పార్టీ పెడతానని.. ప్రజాభిప్రాయ సేకరణకే ఈనెల 25వ తేదీ నుంచి తమ సొంత ఊరు నిజామాబాద్ నుంచి జనం బాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు



2వ పేజీలో..

# కోట్లు కొల్లగొట్టినా.. కొరవడిన పర్యవేక్షణ

**(మొదటి పేజీ తరువాయి..)**

మిల్లర్లకు అనుమానాస్పద బిల్లులు, తక్కువ ధాన్యం తిరిగి సమర్పణలపై నోటీసులు పంపినప్పటికీ, అదంతా పేపర్‌వర్క్‌కే పరిమితమైపోయింది. ధాన్యం ఎక్కడికి పోయిందనే ప్రశ్నకు సమాధానం లభించకుండానే ఫైళ్లు కాగితాల మీదే తిరుగుతున్నాయి. కొంతమంది మిల్లర్లు తేమ కారణంగా ధాన్యం చెడిపోయిందనే అనే కారణంతో తప్పించుకుంటున్నారు.

**మిల్లర్ల మాయా బోర్డులు . కొత్త పేర్లతో పాత వ్యాపారం!..**

తమపై విచారణ ప్రారంభమవుతుందనే అనుమానంతో చాలామంది మిల్లర్లు పాత పేర్ల బోర్డులు తిప్పేసి, కొత్త పేర్లతో మిల్లులను రిజిస్టర్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. కొన్ని చోట్ల, పాత మిల్లర్ పేరుతోనే కొత్త మిల్లర్‌ను చూపించి బిల్లులు తయారు చేస్తున్నట్లు సివిల్ సప్లై శాఖ అంతర్గత సిబ్బంది అంగీకరిస్తున్నారు. అంతేకాకుండా, గోదాముల వద్ద లాక్‌లు వేసి "నిర్మాణ పనులు జరుగుతున్నాయి" అంటూ విచారణ బృందాలను వెనక్కి తిప్పుతున్న ఘటనలూ చోటుచేసుకున్నాయి.

**రైతుల కష్టానికి తూటా మిల్లర్ల కడుపుకి గింజ..**

మార్కెట్‌లో ధర పడిపోతుందనే భయంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ధాన్యం ఇచ్చారు. కానీ మిల్లర్ల నిరక్ష్యం, అధికారుల అనసత్వం వల్ల ఇప్పుడు ఆ ధాన్యం క్షేత్ర స్థాయిలో కనిపించదు. రైతు చెమటతో పండిన గింజ ఇప్పుడు అవినీతి బలిలో పడిందని రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**సివిల్ సప్లై శాఖ చేతులెత్తేసింది..**

అధికారులు మాత్రం విచారణలో మింగిన వ్యవహారం ఉందని, తుది లెక్కలు సర్దుబాటు జరుగుతున్నాయటూ సంబంధించిన శాఖల అధికారులు తప్పించుకుంటున్నారన్న విమర్శలు సైతం లేకపోలేదు. కానీ ఆ లెక్కల సర్దుబాటు గత ఏడాది నుంచే కొనసాగుతోంది. స్వయంగా జిల్లా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన సమయంలో, మిల్లర్లకు రాజకీయ ఆశ్రయం ఉండటంతో దర్యాప్తు నిలిచిపోయిందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**మింగిన ధాన్యాన్ని కక్కించే రోజు ఎప్పుడో...**

ముచ్చటగా మూడేళ్లు గడిచిపోతున్న మింగిన కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యాన్ని కక్కించేదెప్పుడోన్న ప్రశ్నలు వేటాడుతూనే ఉన్నాయి. నిజాయితీగా ప్రభుత్వ నిబంధనల మేరకు ఎటువంటి బకాయిలు లేకుండా సీఎంఆర్ చెల్లించిన మిల్లర్లు కోట్ల రూపాయల విలువ చేసే దాన్యాన్ని మాయం చేసిన మిల్లర్లకే తిరిగి ధాన్యాన్ని దిగుమతి చేసేలా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల ధాన్యాన్ని మింగిన మిల్లర్లు మాత్రం కొత్త పేర్లతో వ్యాపారం కొనసాగిస్తున్నారు.

**వాస్తవ గణాంకాలు ఇవి...**

వాస్తవంగా యాదాద్రి భువనగిరిజిల్లాలో 1,86,181ల ధాన్యాన్ని దిగుమతిచేస్తే అందులో కేవలం 262 ఆర్వోల ద్వారాసుమారుగా 1,53,867 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంత మంది మిల్లర్లు నిజాయితీగా ఎగుమతి చేస్తేసుమారుగా 73 కోట్ల విలువ చేసే మరో 32314మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమంది రైస్‌మిల్లర్లు నేటికీ ఎగుమతి చేయాల్సి ఉంది. అదేనల్లగొండ జిల్లాలో 130 రైస్ మిల్లులకు సుమారుగా3,04,833 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాల నుంచి దిగుమతి చేస్తే అందులో 339ఆర్వోలద్వారా సుమారుగా 1,92,653 మెట్రిక్‌టన్నుల ధాన్యా న్ని ప్రభుత్వానికి ఎగుమతిచేస్తే సుమారుగా 249 కోట్ల విలువ చేసే మరో1,12,180 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమందిమిల్లర్లు నేటికీ ప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సి ఉంది. అదే సూర్యాపేట జిల్లాలో 69 మిల్లులకుసుమారుగా 2,98,259 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి ప్రభుత్వం దిగుమతి చేస్తే అందులో 173 ఆర్వోల ద్వారా కేవలం 59,847 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ప్రభుత్వానికి ఎగుమతి చేస్తే సుమారుగా 531 కోట్లవిలువ చేసే 2,38,411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వానికి నేటికి ఎగుమతి చేయాల్సి ఉన్నట్లుతెలుస్తుంది .ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగాసుమారుగా 843 కోట్ల ధాన్యాన్ని ప్రభుత్వానికిఎగుమతి చేయాల్సి ఉంది.

**వందల కోట్లల్లో బకాయిలు..**

ముచ్చటగా మూడు సంవత్సరాలుగడిచిపోతున్న వేలం వేసిన ధాన్యాన్ని ఇవ్వడానికిప్రభుత్వం ఇచ్చిన చివరి అవకాశం ముగిసి పదినెలలు గడుస్తున్న రాష్ట్రవ్యాప్తంగా 19,12,523మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంట్రాక్టర్ కు ఇవ్వాల్సి ఉంది. అందులో యాదాద్రి జిల్లాలో సుమారుగా 32314 మెట్రిక్ టన్నులు, నల్గొండ జిల్లాలో 1,12,180మెట్రిక్ టన్నులు, సూర్యాపేట జిల్లాలో 2,38,411మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లుప్రభుత్వానికి ఎగుమతి చేయాల్సి ఉంది.

# సర్దుకున్న సరిహద్దు చెక్ పోస్టులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కమిషనర్ ఆదేశానుసారం అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద రవాణా శాఖ చెక్పోస్టులను మూసివేశారు. చెక్ పోస్టుల వద్ద రహదారులపై ఉన్న భార్యకేడ్లు, డ్రమ్ములు తొలగించారు. రికార్డులను పరికరాలు ఫర్నిచర్ వాహనాల వివరాల దస్త్రాలను నల్లగొండకు తరలించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత 15 చెక్పోస్టులు ఏర్పాటు చేయగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు చెక్పోస్టులు ఏర్పాటు చేశారు. వాడపల్లి, నాగార్జునసాగర్, కోదాడ వద్ద నల్లబండగూడెం చెక్ పోస్టులు ఎత్తివేశారు. పక్క రాష్ట్రాల నుండి రాకపోకలు సాగేవి. వాహనాల నుంచి పన్ను వసూలు చేసేవారు. ఈ చెక్ పోస్టుల ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం వచ్చేది. నూతన విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆన్లైన్లో పన్ను వసూలుకు ప్రభుత్వం వాహన యాప్ అమల్లోకి తెచ్చింది. సరిహద్దుల వద్ద రవాణా శాఖ ఏఎన్పిఆర్(ఆటో నెంబర్ ప్లేట్ రీడర్) కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఇందుకుగాను ఈ ఎన్ఫోర్స్మెంట్ సాఫ్ట్వేర్ రూపొందించారు. రాష్ట్రంలోకి ప్రవేశించే వాహనాలను గుర్తించేందుకుగాను వాహన యాప్ అనుసంధానం చేస్తారు. దీంతో ఇతర రాష్ట్రాలకు చెందిన వాహనాల వివరాలు తెలుసుకోవచ్చు. ఎవరైనా అక్రమంగా ప్రవేశిస్తే మొబైల్ బృందాలు వారిని పట్టుకుని కేసులు నమోదు చేయవచ్చు. మొబైల్ చెకింగ్ బృందాలతో తనిఖీలు కొనసాగుతాయి. ఇది ఇలా ఉండగా రాజకీయ కారణాలతో నాలుగేళ్లుగా రవాణా శాఖ అంతర్రాష్ట్ర చెక్పోస్టులను తొలగించలేదు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చాయి. అవినీతిని నిర్మూలించేందుకు అవినీతి నిరోధక శాఖను ఏర్పాటు చేయాలని అనుకున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం వాటిని తొలగించక తప్పలేదు. 2017 సంవత్సరంలో జిఎస్టి అమలు తర్వాత రవాణా శాఖ చెక్ పోస్ట లను తొలగించాలని నిర్ణయించింది. పలు రాష్ట్రాలు చెక్పోస్టులను తొలగించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వము జాప్యం చేసింది. ఇక మొబైల్ బృందాలు రహదారులపై తిరుగుతూ అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేస్తాయి. లోపాలు కనిపిస్తే మొబైల్ బృందాలు వెంటనే వాహనాలను సీజ్ చేస్తారు. జరిమానా విధించడంతోపాటు పర్మిట్ రద్దు చేస్తారు. లైసెన్సులు స్వాధీనం చేసుకుంటారు. అవసరమైతే లైసెన్సులను రద్దు కూడా చేస్తారు. ఇక మొబైల్ చెకింగ్ బృందాలను ఏర్పాటు చేసే పనిలో రవాణా శాఖ అధికారులు ఉన్నారు. అంతర్రాష్ట్ర రవాణా చెక్పోస్టుల కార్యాలయాల్లో పనిచేసిన కొంతమంది సిబ్బందిని మొబైల్ చెకింగ్ బృందాలలో నియమించే విధంగా రవాణా శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలోని చెక్పోస్టుల్లో మాన్యువల్ లావాదేవీలనే కొనసాగించారు. పర్మిట్లు, ఓవర్ లోడ్ తనిఖీల పేరుతో వాహనాలను నిలిపి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయటాన్ని గమనిస్తూ వచ్చిన ప్రభుత్వం తొలగింపుకు నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలు వాహన్ సారథి పోటర్లు చేరినప్పటికీ తెలంగాణ మాత్రం చేరలేదు. కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి మేరకు చెక్ పోస్ట లను రద్దు చేయక తప్పలేదు. చెక్ పోస్టుల్లో ఉద్యోగాల భర్తీకి కూడా ప్రజా ప్రతినిధుల పైరవీలు అధికంగా ఉండేవి. పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారిన తర్వాతే పోస్టింగులు ఇచ్చేవారని ప్రచారం జరిగింది. ఇష్టారాజ్యంగా పోస్టింగులు ఇచ్చేవారని ఆరోపణలు వచ్చాయి. వాహన సారధి పోర్టల్ ఆధారంగా డేటా విషయంలో సమన్వయం సాధ్యమవుతుంది. అన్ని టోల్ ప్లాజాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా వాహనాల కదలికలు రికార్డ్ అవుతాయి. ఏమాత్రం అనుమానం వచ్చినా వాటి ఆధారంగా పసిగట్టవచ్చు. వాహన్ సారథి పోర్టల్ ద్వారా ఎంతో ప్రయోజనము కలుగుతుంది. అంతేకాకుండా మొబైల్ చెకింగ్ బృందాలతో కూడా అనుమానం వచ్చిన వాహనాలను వెంటనే పసిగట్టవచ్చు. అవినీతికి, అక్రమాలకు ఇక ఆస్కారం ఉండదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మూడు అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులను తొలగించి తాళాలు వేసి సామాగ్రిని నల్లగొండకు తరలించారు. ప్రభుత్వ నిర్ణయం సరైందని అభిప్రాయపడుతున్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా అధికారులు పత్తి కొనుగోలు చేసేలా చూడాలి

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

కాటన్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పత్తి కొనుగోలు చేసేలా చూడాలని, కిసాన్ కపాస్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి సూచించారు. గురువారం ఆయన సూర్యాపేట మండలం, బాలెంలలోని మంజిత్ కాటన్ ఫ్యాక్టరీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.తోకలిసి,సందర్శించారు. మాయిచర్ మిషన్ ద్వారా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సంవత్సరం సి సి ఐ నూతన పద్దతిలో పత్తి కొనుగోలు చేయాలని సూచనలు చేసిందని ,కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని పత్తిని విక్రయించుకోవచ్చని తెలిపారు. కిసాన్ కపాస్ యాప్ ద్వారా గ్రామాల వారీగా రైతులు ఎలా స్లాట్ బుక్ చేసుకోవాలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని, జిల్లాలోని పత్తి రైతులు అందరు చరవాణి నంబర్లు అప్ డేట్ చేయాలని చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రజలు కోరితే పార్టీ స్థాపిస్తా ..

**(మొదటి పేజీ తరువాయి..)**

కల్వకుంట్ల కవిత ప్రకటించారు. జాగృతి నేతలతో కలిసి గురువారం ఆమె శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. తనను ఆశీర్వదించాల్సిందిగా శ్రీ స్వామి వారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. మొన్న తిరుపతిలో వెంకన్న స్వామిని ఇప్పుడు యాదగిరిగుట్ట లో నరసన్నను దర్శించుకొని... ప్రజా సమస్యలను అర్థం చేసుకునే శక్తి ఇవ్వాలని కోరుతూ దైవదర్శనాలు చేసుకుంటున్నామన్నారు. ప్రతి జిల్లాలో రెండు రోజుల చొప్పున 33 జిల్లాలలో నాలుగు నెలల పాటు జనం బాటలో ఆయా స్థానిక సమస్యలు తెలుసుకుంటామని మేధావులు విద్యావంతులు రైతులు యువత మహిళలు అలాగే అన్ని వర్గాలతో మమేకం అవుతామని, ప్రజా సమస్యల పరిష్కారం ఎలా చేయాలన్న విషయంపై దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడేందుకు జాగృతికి ఈ జనం బాట ఒక వేదికగా మారనుందని కవిత చెప్పుకొచ్చారు. మళ్లీ వచ్చినప్పుడు యాదగిరి గుట్ట సమస్యలపై స్పందిస్తా తెలంగాణ వచ్చాక కేసీఆర్ యాదగిరిగుట్టని చక్కగా పునర్నిర్మించారని కల్వకుంట్ల కవిత అన్నారు. యాదాద్రి ప్రాశ్యస్తాన్ని కాపాడే విధంగా ఇప్పుడున్న ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. తాము వస్తుంటే విచిత్రమైన హోర్డింగ్ లను చూశాం. అలా కాకుండా తిరుమలలో మాదిరిగా స్వామి వారి హోర్డింగ్ లు చిత్రపటాలే ఇక్కడ ఉండేలా చూడాలి. మళ్లీ యాదగిరిగుట్ట కి వస్తాం. అప్పుడు ఇక్కడున్న అన్ని సమస్యలపై వివరంగా మాట్లాడతా అని ఆమె అన్నారు. పుష్క లంగా రాజకీయాలు తప్పక మాట్లాడతాం తెలంగాణ జాగృతి ఎన్జీవో గా పుట్టి 19 ఏళ్లుగా కొనసాగుతోంది. ప్రజా సమస్యలతో పాటు రాజకీయ అంశాలను కూడా గతంలో మేము మాట్లాడాం. ఎప్పుడు మాట్లాడుతూనే ఉంటాం అని కవిత ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా రాజకీయాలు, రాజకీయ సమీకరణాలు మాట్లాడటం జరిగింది. సివిల్ సొసైటీ సంస్థ అయినప్పటికీ అవసరమైతే రాజకీయాలు పుష్క లంగా మాట్లాడతాం అన్నారు .రాజకీయాలు మాట్లాడాలంటే రాజకీయ పార్టీగానే ఉండాల్సిన అవసరం లేదు. పార్టీ రావాలని ప్రజలు కోరుకుంటే తప్పకుండా వస్తాం. అందులో ఇబ్బందేమీ లేదు. ఏపీ లో మూడు, తమిళనాడు లో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కేరళలో గల్లీకి ఒక పార్టీ ఉంది. పార్టీలు ఉండటం పెద్ద విషయం కాదు. వాటి వల్ల ప్రజలకు మేలు జరగాలి. నేను పార్టీ పెడితే నాకు లాభం కాదు. ప్రజలకు మేలు జరిగేందుకు ప్రయత్నిస్తా. ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకునేందుకు ఖిజనం బాట ద్వారా వారిని కలిసేందుకు వెళ్తున్నాం అని కల్వకుంట్ల కవిత తెలిపారు.

# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సారించాలి : ఎస్పీ

**(మొదటి పేజీ తరువాయి..)**

తీసుకోవాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయం పోలీసు అధికారులతో నిర్వహి ంచిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల నియం త్రించడానికి తీసుకుంటున్న చర్యలు, పెండింగులో ఉన్న కేసుల వివరా లు, కేసుల పరిష్కారానికి అధికారులు చూపిస్తున్న చొరవ, నేరాలకు పాల్పడిన నేరస్తులకు కోర్టులో శిక్షలు పడే విధంగా తీసుకుంటున్న ముందస్తు చర్యలను జిల్లా ఎస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజా అవసరాలకు అనుగుణంగా పోలీసు శాఖ పారదర్శకంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు పొందేలా ముందుకు సాగాలన్నారు. పెరిగిపోతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి నియంత్రణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేకుండా పని చేయాలన్నారు. ముఖ్యంగా నిఘా వ్యవస్థకు ప్రధాన సంపత్తిగా మారిన సిసి టీవీల వల్ల భద్రతా ప్రమాణాలు పెరుగుతున్న క్రమంలో నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ లో సిసి కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. నేరం చేసే వాడికి శిక్ష పడాలి, నేరం చేయని వారికి రక్షణగా ఉంటూ, సమర్ధ సేవలు ప్రజలకు అందాలన్నా సంకల్పంతో పోలీస్ శాఖ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదేవిధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాలన్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణ వేగవం తంగా పూర్తి చేసి కోర్ట్ లో ఛార్జ్ సీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం అవసరమైన అన్ని రకాల రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించడం, అన్ని ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలను అధిగమించేందుకు సంబంధిత శాఖలు, ప్రజలను సమన్వయం చేస్తూ వాటిని అధిగమించేలా ముందుకు సాగాలన్నారు. జిల్లాలో దొంగతనాలు నివారణకు రాత్రి, పగలు పెట్రో లింగ్ నిర్వహించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రౌడీ షీట్స్, సస్పెక్ట్స్, పాత నేరస్థుల పై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. సైబర్ నేరాల ఆన్ లైన్ బెట్టింగ్, లోన్ యాప్ ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు అక్రమ గంజాయి, జూదం, పీడీఎస్ బియ్యం, అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పి, శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, డిసిఆర్బి, డిఎస్పీ రవి, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కన్న కొడుకులే నిందితులుగా తేల్చిన పోలీసులు

**హత్యకు దారితీసిన అక్రమ సంబంధం.**
**హత్య కేసులో నింధితుల అరెస్టు.**
**డిఎస్పి ప్రసన్న కుమార్.**

**సూర్యాపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** మనిషి జీవితంలో అక్రమ సంబంధాలు ఎప్పుడూ అపాయ కరమే అనే విషయాన్ని ఖరారు చేసే రీతిలో ఈ సంఘటన ఆత్మకూరు మండలంలో ఇటీవల చోటు చేసుకుంది. ఏపూర్ గ్రామానికి చెందిన కొరివి బిక్షమమ్మ వయసు (40) హత్యకు అక్రమ సంబంధమే కారణమని డిఎస్పి ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆమె గత మూడు సంవత్సరాలుగా వేరే గ్రామానికి చెందిన వ్యక్తితో అక్రమం కలిగి ఉండటంతో భర్త కొరివి మల్లయ్య కుటుంబ సభ్యులు ఆమెను ప్రవర్తన మార్చు కోమని పలుమార్లు హెచ్చరించారు. వారు చెప్పిన మాటలు లెక్కచేయకుండా అదే విధంగా తన యొక్క అక్రమ సంబంధం కొనసాగిస్తుండ డంతో తన యొక్క చిన్న కొడుకు పెళ్లి సంబం ధాలు రావడం లేదని ఊరిలో పరువు పోతుందని భావించి అందుకు అతని భార్య బిక్షమమ్మ ను



చంపేస్తే తప్ప మరొక మార్గం లేదని భావించి తన యొక్క ఇద్దరు కొడుకులు కొరివి ప్రవీణ్, కొరివి భరత్ తో చర్చించి తన అన్న కొడుకు కొరివి మహేష్ అతని ఫ్రెండ్స్ వంశి, జనార్దన్ లు అందరు కలిసి ఒక పథకం వేసుకొని అక్టోబర్ 21వ తారీఖున ఉదయం పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీకి సదరు కొరివి బిక్షమమ్మ వచ్చి మధ్యాహ్నం తిరిగి ఇంటికి వెళుతున్న మార్గ మధ్యలో ముందుగా అనుకున్న ప్రకారం జనార్ధన్ బైక్ మీద వచ్చి శ్రీరాములు ఇంటి ముందు ఆమెను అడ్డగించి వెంటనే మహేష్ కు ఫోన్ ద్వారా తెలుపగా మహేష్ వంశీయులు కారులో వచ్చి మహేష్ తన వద్ద ఉన్న కత్తితో గొంతు కోసి మీద పొడవుగా వంశీ కూడా తన వద్ద ఉన్న కత్తితో ఆమెను చాతి మీద వీపున పొడిచి అక్కడి నుండి ముగ్గురు పారిపోయారు. ఈ హత్య కేసు గాలింపు భాగంగా గురువారం సూర్యాపేట పట్టణం లో హైటెక్ బస్టాండ్ ముందు కారు అడ్డ వద్ద ఐదుగురు నిందితులను పట్టుకున్నారు. ఇట్టి కేసు ఎస్పీ పర్యవేక్షణ లో డిఎస్పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పరిశోధనాధికారి రూరల్ సీఐ రాజశేఖర్, ఆత్మకూర్ ఎస్సై శ్రీకాంత్, చివ్వేంల ఎస్ఐ మహేష్, ఆత్మకూర్, చివ్వేంల సిబ్బందిని అభినందించారు. నిందితుల వద్ద నుండి ఒక కారు, మూడు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడి చేసిన నిందితులను రిమాండ్ కు తరలించారు. పరారిలో ఉన్న మరో నిందితుడి కొరివి మహేష్ కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

## నేరాలు-దారుణాలు

## పిచ్చికుక్కల స్వైరవిహారం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 23**



పిచ్చికుక్కల స్వైర విహారం రోజురోజుకీ పెరిగిపోతుందని దీనివల్ల పసిపిల్లలు పెద్దవాళ్లు అందరూ ఇబ్బందుల పాలవుతున్నారని అధికారులు వీటి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గురువారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో హోలియా దాసరి కాలనీలో రావుల సైదులు కుమారుడు ఇంటిముందు ఆడు కుంటూ ఉండగా పిచ్చికుక్క దాడి చేసి కరిచింది తీవ్ర గాయాల పాలైన బాలుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు కుక్కల గురించి నిర్ణయం తీసుకొని అవి దాడి చేయకుండా ఏమి చేయాలనే వాటిపై చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఖబర్దార్ గాధర్ కిషోర్ కుమార్

**జిల్లా పృధ్వీ రాజ్**



**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 23** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని 'చామ'లం అని కించపరుస్తూ మాట్లాడడాని నార్కట్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లా పృథ్వీరాజ్ గురువారం నార్కట్ పల్లి పట్టణంలో ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ గాదరి కిషోర్ కుమార్ కాదు నువ్వు గదరి కిషోర్ కుమార్ అన్నారు. ఎంపీ రాజకీయ చరిత్ర గురించి మాట్లాడే చరిత్ర గాదరి కిషోర్ ది కాదని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో రెండు సార్లు ముక్కి ముక్కి 1500 ఓట్లతో గెలిస్తే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఎంపీ 2 లక్షల పైన మెజార్టీ ఓట్లతో గెలిచారని గుర్తు చేశారు. ఇలాంటి అహం పూరిత మాటలతో మాట్లాడుతుండంతోనే రాష్ట్రంలో నీ దొరకు నియోజకవర్గం లో నీకు తుంగతుర్తి ప్రజలు ఓట్లతో తగిన బుద్ధి చెప్పారు అయినా మీ బుద్ధి మారడం లేదని అన్నారు. ఇకనైనా నీ అహం పూరిత మాటలు మానుకోని ఎడల తుంగతుర్తి ప్రజలు ఓట్లతో ఎలాగైతే బుద్ధి చెప్పారో భవిష్యత్తులో కూడా మళ్లీ బుద్ధి చెబుతారని తెలియజేశారు. మాట్లాడిన మాటలకు ఎంపీ కి తక్షణమే క్షమాపణ చెప్పాలి. లేనియెడల నల్లగొండ జిల్లాలలో అడుగుపెట్టనివ్వమని యూత్ కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుగుడు రవి యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బోడ సత్యనారాయణ ,రవి యాదవ్ మెడబోయిన అభి యాదవ్, సలీం, సిరిపంగి మహేందర్ ,డెంకల స్వామి, బోయిని మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నియంత్రణకు టీకా మాత్రమే పరిష్కారం

**పశువైద్య, పశుసంవర్ధక శాఖ రాష్ట్ర సంచాలకులు డా. బి. గోపి**

**చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** గాలికుంటు వ్యాధి కట్టడికి టీకా ఒక్కటే పరిష్కారం అని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని పశువైద్య, పశుసంవర్ధక శాఖ రాష్ట్ర సంచాలకులు డా. బి. గోపి అన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. పాడి రైతులు, పశుపోషకులకు పశువులకు తరచూ వచ్చే వ్యాధులు వాటి నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏటా రెండు సార్లు పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ఉచిత టీకా కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఏడవ విడత కార్యక్రమం అక్టోబర్ 15 నుండి నవంబర్ 14 శుక్రవారం వరకు నెలరోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు, 4 నెలలు దాటిన దూడలకు, గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ కోసం గాలికుంటు టీకాలు ఇస్తామని తెలిపారు. పాడి రైతులు క్రమం తప్పకుండా పశువులకు టీకాలు వేయించుకోవాలని, తద్వారా గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా అవతరించడానికి తోడ్పాటు అందించాలని కోరారు. ఒకసారి గాలికుంటు వ్యాధి నిర్మూలితమైతే మన దేశానికి గుర్తింపు వస్తుందని, పాడి మరియు



పశు ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో వృద్ధి, ఎగుమతులు పెరుగు తాయని, తద్వారా రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని వివరించారు. జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డా. జి.వి. రమేశ్ మాట్లాడుతూ ప్రతి రైతు పశుగ్రాస పచ్చిక పెంపకం చేపట్టాలని, పాడికి పచ్చిమేత ద్వారా ఆధారం కల్పించాలన్నారు. గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకా తప్పనిసరి వేయించాలని పాడి రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో చిట్యాల పశువైద్యాధికారి డా.వి. అభినవ్, డా. జె. అమరేందర్, రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ సభ్యులు, పారా సిబ్బంది పి. శ్రీను, సైదులు, శ్రీనివాస్, మల్లారెడ్డి, వెంకన్న, సునీత, సతీష్, గోపాల మిత్రులు, సత్య నారాయణ, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యాన్ని తరలించేందుకు లారీలను సిద్ధంగా ఉంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి.....**



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 23** మండలంలోని ,చౌడంపల్లి, నెమ్మాని శివారులలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఐ కె పి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, అమ్మిన ధాన్యం, లారీలు, సామాగ్రి, సౌకర్యాల వివరాలను నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసు కున్నారు. ఇప్పటివరకు ఎంత దాన్యం వచ్చిందని కనుక్కోగా వర్షం కారణంగా ప్రతిరోజు మిల్లులకు ధాన్యం పంపలేకపోతున్నామని నిర్వాహకులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ లారీలను సిద్ధంగా ఉంచుకోవాలని, వర్షం తగ్గినప్పుడు సరైన తేమ శాతంతో ఉన్న ధాన్యాన్ని తక్షణమే మిల్లులకు పంపించేందుకు లారీ కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని, నాణ్యత ప్రమాణాలతో సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే పంపించాలని, అదేవిధంగా మరుసటి రోజు, రాబోయే వారం రోజుల్లో మిల్లులకు పంపే ధాన్యాన్ని అంచనా వేసి లారీలను ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. వర్షానికి ధాన్యం తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలని చెప్పారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల డి ఎం గోపికృష్ణ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత వహించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి**

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 23** ప్రస్తుతం ఉన్న వాతావరణం దృశ్య సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ సూచించారు. గురువారం నార్కెట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను ప్రగతి నివేదిక సూచికల ఆధారంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించే విధంగా వైద్యాధికారి సూచించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మండల



వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంజియూ పిడిఎస్యు ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 23** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పి డి ఎస్ యు (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) ఆధ్వర్యం లో సిపిజిఈటి 2025 రెండవ విడత అడ్మిషన్ల కొరకు వచ్చిన నూతన విద్యార్థులకు స్వాగతం పలుకుతూ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి సహాయ సహకారాలు అందించడం జరిగింది. విద్యార్థులు విద్యతో పాటు నాయకత్వపు లక్షణాలు, చైతన్యం, క్రమశిక్షణ అవ సరమని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు హర్షవర్ధన్, మధు, సాయి తేజ, సునీల్, సాయిగణేష్, అంబ్రేష్, ఉదయ్, నగేష్, లలిత తదితరులు పాల్గొన్నారు.

**పదవ తరగతి మెమో పోయినది**

నల్లగిన్నెల శివప్రసాద్,
తండ్రి శ్రీనివాసచారి, వయస్సు:28,
కులం కంచరి,
వృత్తి : ఎటిఎం టెక్నీషియన్,
గ్రామం: కురుమపల్లి, మండలం: చింతపల్లి, జిల్లా నల్లగొండ అను నేను తేదీ2/10/2025గురువారం హైద్రాబాద్ నుండి చండూరుకు నా సొంత బైక్‌పై వస్తుండగా, చండూరులో నాయొక్క పదవ తరగతి ఒరిజినల్ మెమో మే2015, రిజిస్టర్ నెంబర్ 1523150084-1, ఫ్రం 233801 జెడ్పి హైస్కూల్, చండూరు, జిల్లా నల్లగొండకు చెందిన ఒరిజినల్ పదవ తరగతి మెమో పోయినది. కనుక దొరికినవారు **ఫోన్ నెంబర్ 9346363219** ను సంప్రదించాలని మనవి.

# విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్ బాగుంటుంది

**జిల్లాకలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

**మునగాల,అక్టోబర్23,ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్ బాగుంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ విద్యార్థులకు సూచించారు.గురువారం మునగాల మండలంలోని మాధవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠాలు చదివించగా,వారు సరిగ్గా చదవకపోవటంతో పాటు, హోమ్ వర్క్, నోట్‌బుక్స్ సరిగ్గా లేకపోవటంతో ఉపాధ్యాయులపై ఆగ్రహంవ్యక్తం చేశారు. శుక్రవారం ఎంఈఓ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఫలితాలు, ఉపాధ్యాయుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని చరవాణి ద్వారా డిఈఓ అశోక్ ని ఆదేశించారు.విద్యార్థులకు మాతృభాష అయిన తెలుగులో రాయటం, చదవటంలో సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తెలుగు,ఇంగ్లీష్ ఒకపేజీ రాయాలని, రెండు పేజీలు చదవాలని మరలా రెండునెలల తర్వాత ఈపాఠశాలకు వస్తానని,అప్పటిలోగా ప్రతి ఒక్కరు తెలుగు,ఇంగ్లీష్ సబ్జెక్ట్ లలో పట్టు సాధించాలనికోరారు.ఒకటవ తరగతి విద్యార్థులతో తెలుగు,ఇంగ్లీష్,అంకెలు



చదివించారు.పేరు,తల్లిదండ్రులపేరు,ఊరు,మండలం పేర్లు అడిగి తెలుసుకొని పిల్లలు చాలా హుషారుగా ఉన్నారని కితాబు నిచ్చారు.ప్రతిరోజు ఇంటి వద్ద రెండుగంటల పాటు చదువుకోవాలని పిల్లలకు సూచించారు.అంగన్వాడీ పిల్లలతో ముచ్చటించారు.మంచిగా పాటలు పాడటంతో సంతోషం వ్యక్తం చేశారు.భాలింతలు, గర్భిణీ లు,హైరిస్క్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయనవెంట ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయులుమురళికృష్ణ,మణెమ్మ,అంగన్వాడీ టీచర్లు అనిత, సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో పాదచారులకు పొంచి ఉన్న ప్రమాదం

**కోదాడ టౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**



కోదాడ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పాదచారులతో పాటు ద్విచక్ర వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్న సంఘటన కోదాడ పట్టణ ప్రధాన రహదారిపై నెలకొని ఉంది.కోదాడ పట్టణ ప్రధానరహదారి మధ్యలో రామిరెడ్డిపాలెం వద్ద నుండి అలవలపురం స్టేజి వరకు నిర్మించిన డివైడర్లు నాటి డిజైన్‌కు విరుద్ధంగా అనధికారికంగా పాసింగ్ ఏర్పడటంతో పాదచారులతో పాటు వాహనదారులు పలుమార్లు స్వల్ప ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. డివైడర్ నిర్మాణ సమయంలో రామిరెడ్డిపాలెం సమీపంలోని రామ్మూర్తినగర్ వద్ద జేవీఎస్ కంపెనీ వద్ద రంగా థియేటర్ చౌరస్తా,సాయిబాబా థియేటర్ చౌరస్తా,బస్‌స్టాండు వద్ద రెండు, నాగార్జున లాడ్జి సమీపం లో,ప్రభుత్వ వైద్యశాల వద్ద,ఖమ్మం క్రాస్ రోడ్ల వద్ద, శ్రీ శిరిడి విద్యాలయం వద్ద శ్రీరంగాపురం గ్రామ సమీపంలో సదా కాలేజ్ సమీపంలో వాహనాలు మల్లేందుకు పాసింగ్ ఏర్పాటు చేసారు.సదరు డివైడర్ నిర్మాణ సమయంలో మున్సిపల్ కార్యాలయం వద్ద పాసింగ్ ఏర్పాటు చేయడానికి డివైడర్ ను కూల్చివేసేందుకు కొద్దిమంది ప్రయత్నించగా వివాదంకాస్త పోలీస్ స్టేషన్ కు చేరుకుంది.నాడు నిబంధనల మేరకు ఆ ప్రాంతంలో ఎలాంటి పాసింగు ఏర్పాటుకు అవకాశం లేదని గుత్తేదారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రాజకీయ ఒత్తిడి జరిగినప్పటికీ అవకాశం కల్పించకుండా డివైడర్ నిర్మాణాన్ని కొనసాగించారు.అనంతరం జరిగిన పరిణామాలతో పట్టణంలో శ్రీనివాస థియేటర్ వద్ద మున్సిపల్ కార్యాలయం సమీపంలో దేవాలయం వద్ద పోస్ట్‌ఆఫీస్ కార్యాలయం వద్ద అనధికారికంగా పాసింగులు నిర్మించడంతో వాహనాలు ఒకవైపు నుండి మరోవైపు వెళ్ళే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారు.నిబంధన మేరకు డివైడర్ మూలమలుపులో సూచికలు ఏర్పాటు చేయవలసి ఉండగా నాడు గుత్తేదారు ఏర్పాటు చేయకపోగా ప్రజల ఇబ్బందులు గమనిస్తున్న మున్సిపల్ అధికారులు కానీ ఆర్అండ్‌బి అధికారులు గాని వైట్‌లైన్లను ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.డివైడర్ల మధ్య మొక్కలు ఏర్పాటు చేయడంతో ఈ అనధికార పాసింగుల వెంట రోడ్డు దాటే క్రమంలో అటువైపు నుండి వస్తున్న వాహనాలు కనిపించక పోవడంతో పలుమార్లు పాదచారులు ప్రమాదానికి గురైయ్యారు.కనీసం ఈ పాసింగ్‌ల వద్ద సూచికగా వైట్ లైన్లను ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదాలను నివారించే అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా అధికారులు ప్రయత్నం చేయకపోవడం పట్ల పట్టణప్రజలు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధికారికంగా, అనధికారికంగా ఏర్పాటు చేసిన పాసింగుల వద్ద సూచికలను,వైట్ లైన్లను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అయ్యప్ప సన్నిధిలో అన్న ప్రసాద వితరణ

**మునగాల ,అక్టోబర్ 23, ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రంలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను గురుస్వామి మాట్లాడుతూ మాలాధరణ అయ్యప్పలు ఇబ్బంది పడకుండా మధ్యాహ్నం దేవాలయంలో అన్న ప్రసాదాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.దాతలు శ్రీనివాస్ రెడ్డి జ్యోతి,తంగెళ్ల వెంకటేశ్వర్లు మంగమ్మ, బరాకత్‌గూడెం మండవ నరేష్ రేణుక,దంపతులు సహకరించినట్లు తెలిపారు.ప్రసాద వితరణకు ఆలయకమిటీ సభ్యుల తో పాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకరించి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో మాలాధారణ సభ్యులు భక్తులు ఆలయ అభివృద్ధి కమిటీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**కోదాడ టౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**



స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో నేషనల్ మీన్స్ కం మెరిట్స్ స్కాలర్‌షిప్ పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు డి మార్కండేయ, ఎస్.కె కాజా మియా ,బడుగుల సైదులు సొంతనిధుల తో విద్యార్థులకు స్టడీమెటీరియల్ కొనుగోలు చేసి అందజేశారు.సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఇష్టంతో కష్టపడి ఉపాధ్యాయుల సహకారం,ప్రోత్సాహంతో పోటీపరీక్షల్లో ఎంపిక కావాలని తద్వారా ఉజ్వలభవిష్యత్తును పొందాలని సూచించారు.ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయినా విద్యార్థులకు నాలుగుసంవత్సరాల పాటు వార్షికంగా రూ 12,000 నగదు స్కాలర్‌షిప్ అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఆలయాల్లో ఆకాశ దీపోత్సవం

**నడిగూడెం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** కార్తీకమాసం సందర్భంగా మండలంలోని పలు దేవాలయాలలో గురువారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.నడిగూడెం, రత్నవరం, సిరిపురం శ్రీ కోదండ రామస్వామి దేవాలయాలలో ఆకాశ దీపోత్సవం ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు.ధ్వజస్తంభాలకు తాడుతో గిన్నెలను బిగించి ఒత్తులు వెలిగించి భక్తులు నూనె పోశారు.దీపాలను వెలిగించారు.ఆ తర్వాత ఆకాశదీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయఅర్చకులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు.తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.భక్తులు పెద్దసంఖ్యలో ఆకాశ దీపోత్సవాన్ని తిలకించారు.

## కోదాడ వార్త



# నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**నడిగూడెం,అక్టోబర్ 23,ప్రభాతవార్త:**



నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.రాష్ట్రపౌర సరఫరాల,ఇరిగేషన్ శాఖామాత్యులు నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో 150 కంపెనీల తో ఈ నెల 25న హుజూర్‌నగర్ లో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్‌మేళా ద్వారా సుమారు 5000 ఉద్యోగాలు పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కోదాడ,హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధితో పాటు ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి తోడ్పాటు అందించాలని దృఢసంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.మెగా జాబ్ మేళా పై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సూచించారు. జాబ్ మేళా సందర్భంగా నిరుద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్లు వ్యవహరించాలని కోరారు.

# నేడువిద్యుత్ సరఫరా లో అంతరాయం

**కోదాడ అక్టోబర్ 23, ప్రభాతవార్త:** పట్టణంలోని అవుట్డోర్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని లెవెన్ కె.వి ఫీడర్లు కు అవుట్డోర్ సబ్ స్టేషన్ లో అత్యవసర మరమత్తుల కారణంగా సబ్ స్టేషన్ లోని టౌన్ 11 కేవీ ఫీడర్లు 5, అగ్రికల్చరల్ ఫీడర్లు కు శుక్రవారం విద్యుత్ అంతరాయం ఉంటుదని పట్టణం విద్యుత్ ఏఇ నరసింహా నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని నయా నగర్, భవాని నగర్, గో పిరెడ్డి నగర్ ,శ్రీరంగాపురం, అలవాలపురం, లక్ష్మీపురం , మరియు తమ్మర లలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. సదరు ప్రాంతాలలోని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# సాయి మందిరంలో నక్షత్ర హారతి

**నడిగూడెం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**



స్థానిక శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గురువారం నక్షత్ర హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నక్షత్ర హారతిని కన్నుల విందుగా తిలకించారు. నక్షత్రహారతి ప్రాధాన్యత ను తెలియజేశారు. సాయిబాబాకృపకు పాత్రులయ్యారు.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాను సద్వినియోగంచేసుకోవాలి

## చింతకుంట్ల

**కోదాడ టౌన్,అక్టోబర్ 23,ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ నందు ఈనెల 25న శనివారం నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పేర్లు ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ నందు ఉదయం 8:30 నుండి ఈ కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రముఖ కంపెనీల ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.టెన్త్,ఇంటర్,డిగ్రీ, పీజీ,ఐటిఐ, డిప్లొమా ,బిటెక్,ఫార్మసీ,ఎంబీఏ చదివిన నిరుద్యోగులు క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ జాబ్ మేళాలో పాల్గొని ఆయన కోరారు.

## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**జిల్లా ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య**

**నాగార్జునసాగర్,అక్టోబర్23,ప్రభాతవార్త:**

ఈనెల 25న చిట్యాల మండల కేంద్రంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా నాలుగవ మహాసభను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మికసంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య కోరారు.నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో గురువారం స్థానిక తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం నాయకుల తో కలసి మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడు తూ ఉమ్మడి రాష్ట్రంలో కల్లుగీత కార్మికసంఘం ఆధ్వర్యంలో 14 మహా సభలు జరుపుకున్నామని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మహాసభ నిర్వహించడం ఇది నాలుగోసారి అన్నారు. వేలంపాట రద్దుచేసి సొసైటీల ఏర్పాటు,మహిపూజ్ విధానం రద్దు,వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్‌గ్రేషియా లాంటి డిమాండ్లను కలుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేసి సాధించుకున్నామన్నారు.బహుళ జాతి కంపెనీల మద్యం మరియు శీతలపానీయాలు ఉత్పత్తుల దాటికి తట్టుకోలేక కల్లు అమ్మకాలు పడిపోయాయని ఫలితంగా కల్లుగీత వృత్తిలో ఉపాధి లేక బతుకుతెరువు కోసం కల్లు గీత కార్మికులు పట్టణాల వలస బాట పడుతున్నారన్నారు. ఈ వృత్తిలో ప్రమాదాలు జరిగి వికలాంగులుగా,విగత జీవులుగా గీత కార్మికులు మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తతరం ఈ వృత్తిపై ఆసక్తి కనపరచడం లేదని ప్రభుత్వము ఆసరాపెన్షన్లు ఎక్స్‌గ్రేషియాతో సరిపెట్టు కోకుండా వృత్తిలో ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.చెట్లు పెంపకానికి భూమి,కల్లు మార్కెట్టు సౌకర్యం,వృత్తిని ఆధునికరించడంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు.తమ డిమాండ్ల సాధనకోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా ఉన్న గౌడ,గీత కార్మికులందరినీ



రాజకీయ పార్టీలకు అతీతంగా సమీకరించి తమ డిమాండ్లు సాధించు కోవడానికి కల్లుగీత కార్మికసంఘం దృష్టి సారించిందన్నారు.దానిలో భాగంగానే ఈ నెల 25న చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించే తెలంగాణ కల్లుగీత కార్మికసంఘం ఆధ్వర్యంలో నిర్వహించే నల్గొండజిల్లా నాలుగవ మహాసభను జయప్రదం చేయాలని కోరారు.రాష్ట్ర కల్లుగీత కార్పోరేషన్ కు ప్రభుత్వం 5000 కోట్ల బడ్జెట్టు కేటాయించాలని,ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమిని ఇవ్వాలని,కల్లులోని పోషకాలను,ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని, తాటి, ఈత, ఖర్జూర హైబ్రిడ్ మొక్కలను ప్రభుత్వమే ఉచితంగా అందజేయాలని,అర్హులైన వారందరికీ సభ్యత్వము గుర్తింపు కార్డులు కొత్తజిల్లా పేర్లతో ఇవ్వాలని, వృత్తిలో ప్రమాదాల గురై చనిపోయిన వారి కుటుంబాలకు శాశ్వత వికలాంగులకు 10 లక్షల రూపాయలు తాత్కాలిక వికలాంగులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,మెడికల్ బోర్డు విధానాన్ని రద్దు చేయాలని,బెల్ట్ షాపులను తొలగించాలని,గీతన్న బంధుప్రకటించి కుటుంబా నికి 10 లక్షల రూపాయల చొప్పున ఇవ్వాలని, గీత కార్మికులకు వాహనాలు ఉచితంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.వీరితోపాటు నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ కల్లుగీత కార్మికసంఘం నాయకులు తుర్కపల్లి సాయిబాబాగౌడ్, అంతటి నిరంజన్ గౌడ్, శంకర కృష్ణగౌడ్,నడుంపల్లి రాములు గౌడ్,దేవరకొండ లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.




## అసిస్టెంట్ లైన్మెన్ పై డిఈ విచారణ

**నిడమనూరు,అక్టోబర్23, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మారుపాక అసిస్టెంట్ లైన్మెన్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వస్రం నాయక్ పై గురువారం విద్యుత్‌శాఖ మిర్యాలగూడ డిఈ శ్రీనివాసచారి విచారణ చేపట్టారు. ఇటీవల మాజీ మార్కెట్ డైరెక్టర్ జీవనరావు అసిస్టెంట్ లైన్మెన్ వస్రం నాయక్ పై రైతుల వద్ద ట్రాన్స్పారాల పై లంచాలు తీసుకుంటున్నాడని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కీ ఫిర్యాదు చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యుత్ డిఈ శ్రీనివాస చారి మారుపాక గ్రామానికి వెళ్లి రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విచారణ నివేదికను ఉన్నత అధికారులకు నివేదించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఆయన వెంట నిడమనూరు ఏఈ శరత్ కుమార్ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పరామర్శ

**నిడమనూరు, ప్రభాతవార్త, అక్టోబర్23:**



మండలంలోని ఊట్కూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బత్తిని కోటయ్య ఇటీవల కాలంలో మృతి చెందాడని విషయము తెలుసుకున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి గురువారం ఊటుకూరు గ్రామంలోని వారి నివాసానికివెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శిం చారు.ఆయన చిత్రపటానికి ఈ సందర్భంగా మాజీ మంత్రి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య, కొండా శ్రీనివాసరెడ్డి, విజయ్ కుమార్‌గౌడ్,ముంగి శివ మారయ్య, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నర్సింగ్ శ్రీను,బొల్లెపల్లి జానయ్య,బత్తిని పాపయ్య పోలగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు సర్వేయర్ల నియామకం

**నడిగూడెం,అక్టోబర్ 23,ప్రభాతవార్త:** జిల్లాలో సర్వేయర్ల కొరత ఉండడంతో భూసమస్యల పరిష్కారానికి ఇబ్బంది కలుగుతుంది. రెండు, మూడు మండలాలకు ఒకే సర్వేయర్ ఉండడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఉన్న సర్వేయర్లపై పని భారం పడుతుంది.ఈ క్రమంలో ప్రభుత్వము సర్వేయర్ల కొరతను నివారించేందుకు గాను లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకం చేపట్టింది.జిల్లాలో శిక్షణ పొంది పరీక్షలు ఉత్తీర్ణత సాధించిన 155 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లైసెన్సులు అందించా రు.వీరిని జిల్లాలోని ఆయా మండలాలకు కేటాయించనున్నారు.దీంతో భూములకు సంబంధించి కొలతలు త్వరితగతిన పూర్తి కావడంతో పాటు భూవివాదాలు తొలగనున్నాయి. దీపావళి పండుగ ముందు రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతులమీదుగా జిల్లాకు కేటాయించిన 155 మంది లైసెన్సుడు సర్వేయర్లు పత్రాలను స్వీకరించారు.రెండో విడతలో 280 మందిమంది దరఖాస్తులు చేసుకున్నారు.ఇందులో 196 మంది మాత్రమే రిపోర్ట్ చేశారు.వీరికి ఈనెల 26న పరీక్ష నిర్వహిస్తారు.ఉత్తీర్ణత సాధించిన వారికి లైసెన్సులు అందజేస్తారు.దీంతో సర్వేయర్ల కొరత మరింత తీరుతుంది.ప్రభుత్వము వీరికి వేతనము ప్రకటించలేదు.వారు చేసిన కొన్ని సర్వే ఆధారంగానే మూడువిడతల్లో వారి ఖాతాల్లో డబ్బులు జమ కానున్నా యి.రెండు ఎకరాల లోపు భూమి సర్వే చేస్తే 1000 రూపాయలు, రెండు నుంచి ఐదు ఎకరాలకు 2000 రూపాయలు,ఐదు నుంచి పది ఎకరాలకు 5000 రూపాయలు ఇవ్వనున్నారు.మూడు విడతల్లో ఈ పైకము ఇస్తారు. ఫీల్డ్ విజిట్ చేసినందుకు 30మ్యాప్ తయారీ తర్వాత 30 సర్వేయర్ కు నివేదిక ఇస్తే మరో35శాతం ఇస్తారు.ఐదు శాతం డిపార్ట్మెంట్ కు వెళుతుంది. లైసెన్సుడు సర్వేయర్ల నియామకంతో ఇబ్బందులు తొలగనున్నాయి.

## ఘనంగా కేఎల్ఎన్ రావు 101 వ జయంతి వేడుకలు

**మునగాల, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రేపాల గ్రామం లో గ్రంథాలయం లో కీర్తిశేషులు కేఎల్ నరసింహారావు విగ్రహం వద్ద 101 వ జయంతి వేడుకలు గ్రామ వెలుగు నాట్యమండలి, కేఎల్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ వెలుగు నాట్యమండలి అధ్యక్షులు మొగిలిచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కే ఎల్ నరసింహారావు గ్రామ వెలుగు నాట్యమండలి కొరకు అహర్నిశలు పనిచేశారన్నారు. రేపాల పరగణా కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పేరు ప్రఖ్యాతలు పొందారన్నారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మరియు గ్రామ వెలుగు నాట్యమండలి మాజీ అధ్యక్షుడు పానుగోటి రంగా మాట్లాడుతూ కె.ఎల్ నరసింహారావు 1946లో గ్రామ వెలుగు నాట్య మండలి స్థాపించారన్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు రేపాల గ్రామంలో ఇంటికి ఒక కళాకారుల ను తయారు చేశారన్నారు.రేపాలకు మొట్టమొదటిసారిగా కరెంటు ను తీసుకొచ్చారన్నారు.తెలంగాణ లే కాకుండా ఆంధ్రప్రదేశ్ లో కూడా వారికి చాలా ఆదరణ ఉందన్నారు. వారు రచించిన నాటికలు నాటకాలు ప్రభుత్వం తీసుకొని వాటిని ప్రచురించటం తెలుగు విశ్వవిద్యాలయంలో వారి రచనలను భద్రపరిచినట్లు తెలిపారు.తెలంగాణ తొలి మాండలిక భాషలో ఆయన మొట్టమొదటిగా నాటకాలు రాసినారన్నారు. దూరదర్శన్ లో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేశారన్నారు.ఈ గ్రామానికి ఆయన చేసిన సేవలుమరువలేనివనిఅన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెలుగు నాట్యమండలి ప్రధాన కార్యదర్శి సారిక పెద్దరామయ్య, కెల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు పందిరి పుల్లారెడ్డి,కళాకారులు సారిక పెద్ద లింగయ్య, గవిని కోటయ్య, గవిని పెద్ద లక్ష్మీనరసింహం,పల్లి ఆదిరెడ్డి,కుంటి గొర్ల వెంకటేశ్వర్లు,గండు హనుమంతు,బెజవాడ సీతారాములు,బత్తుల నరసయ్య,పల్లి జానారెడ్డి, బెజవాడ కృష్ణయ్య,చిట్యాల రమేష్,రావు జానకమ్మ,బెజవాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మారేపల్లిలో నేడు ఐకెపి సెంటర్ ప్రారంభం

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 23:**

అనుముల మండలం మారేపల్లి గ్రామంలో నూతన ఐకెపి సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు అనుమల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఐకెపి సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పాల్గొని ప్రారంభిస్తారని కావున రైతులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, యువజన నాయకులు, విద్యార్థులు సంఘ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటు

**సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి**

**త్రిపురారం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**



మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సింగం వెంకటయ్య ఆకస్మిక మృతి పార్టీకి తీరనిలోటు అని సీఎల్పీ మాజీనేత కుందూరు జానారెడ్డి అన్నారు.గురువారం గుండెపోటు తో ఆకస్మికంగా మృతిచెందిన వెంకటయ్య మృతదేహాన్ని ఆయన సందర్శించి పార్థీవ దేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుం దన్నారు.ఆయన వెంట ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య,మాజీ ఎంపీటీసీ అంబటి రాము,నాయకులు గణేష్, సంతోష్, బిస్మిల్లా, గుండెబోయిన రామయ్య యాదవ్ తదితరులున్నారు.

## 26న మాజీ ఎమ్మెల్యే రాంమూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ

**హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 23:**



ఈనెల 26వ తేదీన త్రిపురారం మండలం పెద్ద దేవులపల్లి గ్రామం లో తమ తండ్రి అయిన మాజీ శాసనసభ్యులు గుండెబోయిన రాంమూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు ఆయన కుమారులు గుండెబోయిన కోటేశ్ యాదవ్, నగేష్ యాదవులు తెలిపారు. గురువారం హాలియాలు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పాత చలకుర్తి నియోజకవర్గం ప్రస్తుతం నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధికి తన తండ్రి ఎనలేని కృషి చేశారన్నారు.పెద్దవూర, అనుముల, నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని టయిలాండ్ భూములకు సాగునీరు అందించేందుకు వరద కాలువను తీసుకొచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు తెలిపారు.తమ తండ్రితో కలిసి పనిచేసి వివిధ పార్టీలకు కొనసాగుతున్న నాయకులంతా పార్టీలకతీతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# క్రీడారంగంలో సత్తాచాటిన మరియానికేతన్ విద్యార్థులు



**చండూరు,23అక్టోబర్,(ప్రభాతవార్త):** చండూరు మున్సిపల్‌లో గల మరియానికేతన్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉడ్ బాల్,క్రికెట్ టీం లెవెన్ క్రికెట్ అసోసియేషన్ తెలంగాణ ఇబ్రహీంపట్నం నిర్వహించిన క్రీడా పోటీలలో సత్తా చాటడంతో విద్యార్థులను యాజమాన్యం,ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత,ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పనలు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలతోపాటు విద్యారంగంలో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం నిర్వహించిన రాష్ట్రస్థాయిలో మరియానికేతన్ పాఠశాల విద్యార్థులు మూడు బంగారు.మూడు రజత పతకాలు సాధించడంతోపాటు తెలంగాణ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు తెలిపారు.క్రికెట్ టీం లెవెన్ క్రికెట్ అసోసియేషన్ తెలంగాణ ఇబ్రహీంపట్నం నిర్వహించిన ఈ క్రీడా పోటీలలో కెప్టెన్ జక్కలి సాయిరాంయాదవ్ టీం మెంబర్స్ ఉత్తమ ప్రతిభ కనబరిచారని విద్యార్థులను అభినందించారు.అనంతరం క్రీడారంగంలో రాణించిన కెప్టెన్ జక్కలి సాయిరాం యాదవ్,ఎన్ నవనీత్,బి.మురళి, జె.హర్షవర్ధన్,సిహెచ్ యశ్వంత్,క.శివానంద్, వి.రామ్‌చరణ్,పి.భరత్,జి.మాన్విత్,ఎం.అక్షయ్, జె.లక్ష్మణ్,ఎండి. పుర్కాన్,బి.గణేష్,టి.భాను ప్రకాష్‌లకు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత,ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన,పిటి గణేష్,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి మహా పాదపూజ

**చింతపల్లి,23అక్టోబర్,(ప్రభాతవార్త):** అయ్యప్పమాల ఎంతో పవిత్రమైనదని, మాలధారణ స్వాములు భక్తిశ్రద్ధలు, నియమ నిష్టలతో అయ్యప్పస్వామి కృప పొందాలని దేవరకొండ శాసనసభ్యుడు నేనావత్ బాలునాయక్ అన్నారు.చింతపల్లిమండలం గోడుకొండ్ల గ్రామం విటినగర్‌లో కొలువైన శబరికొండ అయ్యప్పస్వామివారి దేవాలయంలో గురువారం జరిగిన మహా పాదపూజ కార్యక్రమంలో భక్తులు,నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీకమాసంలో అయ్యప్ప భక్తులు ధరించేస్వామిమాలతో ఎంతో పవిత్రతను చాటుకుంటారని అన్నారు.మాలధారణ చేసిన స్వాములు కఠిన నియమాలవల్ల జీవనశైలిలో మంచి మార్పు కలుగుతుందని,అయ్యప్ప మాలధరించి శబరిమలకు పాదయాత్రగా వెళ్లే భక్తులను అభినందించారు.ఈ పూజా కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ దొంతం అలవేలు సంజీవరెడ్డి,చింతపల్లి మండల మాజీ ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్, మండల



అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి,మండల మాజీ వైస్ ఎంపిపి యాదిగౌడ్,మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్యగౌడ్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు,గురుస్వాములు,అయ్యప్ప స్వామి భక్తులు,పాల్గొన్నారు.

## పేదల పక్షాన ఉద్యమిస్తాం

**సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి**



**ఆలేరు, అక్టోబర్ 23,(ప్రభాతవార్త):** పేదలకు న్యాయం జరిగేంత వరకు పేదల పక్షాన సిపిఐ పార్టీ ఉద్యమాలు నిర్వహిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ లు అన్నారు. ఆలేరు మండలం కొలనుపాకలో అర్హులైన పేదలకు ప్రభుత్వ భూమి, ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరులోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా పేదల పక్షాన కొలనపాక లోని ప్రభుత్వ భూములపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అనేక భూ పోరాటాలు నిర్వహించినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్,మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కొలనుపాకలోని ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేసేంతవరకు ఉద్యమిస్తామన్నారు. కార్పొరేట్ కంపెనీలకు వందలాది ఎకరాలు కట్టబెడుతున్న ప్రభుత్వం పేదలకు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆలేరు తాసిల్దార్ ఆంజనేయులుకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కార్యదర్శి చౌడు బోయిన కనకయ్య,నాయకులు పోతు ప్రవీణ్, భవాని, పార్వతి, సంపత్ యాదమ్మ, సుశీల, సరిత, సంధ్య లక్ష్మీ తదితరులు ఉన్నారు.

## ఎన్ని ప్రభుత్వాలు మారిన గీతన్నల తలరాతలు మాత్రం మారుతలేవు

**బోలగాని జయరాములు గౌడ్**



**మోటకొండూర్,అక్టోబర్ 23 ,(ప్రభాతవార్త):** ఎన్ని ప్రభుత్వాలు మారినా కల్లుగీత కార్మికుల జీతముల తలరాతలు మాత్రం మారుతలేవని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు అన్నారు.మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్లో గురువారం కల్లుగీత కార్మిక సంఘం మండల నాలుగవ మహాసభ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘం జిల్లా నాయకులు తండ పాండురంగం గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. సంఘం మహాసభలో ముఖ్య అతిథులుగా జయరాములు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో పటిష్టమైన కల్లు గీత కార్మిక సంఘం ఉద్యమాన్ని నిర్మించడం కోసం జరుగుతున్న ఈనెల 28న చౌటుప్పల్ పట్టణంలో జరుగు కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని తెలిపారు.అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దూపటి వెంకటేష్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్ గౌడ్,మాజీ సర్పంచ్ సీస బాలరాజు గౌడ్,బీస కృష్ణంరాజు,స్థానిక గీత సొసైటీ అధ్యక్షులు సంఘం నాయకులు గాజుల బాలరాజు గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోల కృష్ణగౌడ్,గాజుల బాలరాజు, సూదగాని రామదాసు, గుండ్ల పల్లి వెంకన్న, పచ్చి మట్ల రమేష్, సీస సత్యనారాయణ, ఐలి వెంకటేష్,బాలగోని ముత్యాలు,గుండ్ల పెల్లి శ్రీశైలం,గుండు పెంటయ్య, ఈరగాని శంకరయ్య,బుడిగే వెంకన్న,కల్లూరి సత్యనారాయణ,తొండల ఆగయ్యా,దంతూరి సత్య నారాయణ,అంబాల నరసింహులు పాల్గొన్నారు.




## జిల్లా కార్మికసంఘం మహాసభలను జయప్రదం చేయాలి



**చండూరు,23అక్టోబర్,(ప్రభాతవార్త):** ఈనెల 25న చిట్యాలలో జరుగనున్న తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం అధ్యక్షుడు తండారి యాదయ్య గౌడ్ పిలుపునిచ్చారు.గురువారం మున్సిపల్ కేంద్రంలో కరపత్రాన్ని ఆయన విడుదల చేసి మాట్లాడుతూ కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వృత్తిలో ప్రమాదానికి గురైనవారికి ప్రభుత్వం ఇచ్చే ఎక్స్‌గ్రేషియాకు చాలాకాలం పడుతుందని,టాడి కార్పోరేషన్‌నుండి తక్షణ సహాయం అందించాలని కోరారు.ప్రతి సొసైటీకి 5ఎకరాల భూమి ఇవ్వాలని ఉన్న 560జివో అమలు చేయాలని,తాటి,ఈతచెట్లు నరికినవారిపై కఠిన చర్యలు తీసుకునేలా కొత్త చట్టం తీసుకురావాలని అన్నారు.గీతబంధు ప్రకటించి కుటుంబానికి 10లక్షల చొప్పున ఇవ్వాలని, కార్పోరేషన్‌కు 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మోగదాల వెంకటేశం,గీత సహకారసంఘం అధ్యక్షుడు నకరికంటి భిక్షమయ్య, బొమ్మరబోని అనంతరాములు,నక్కపోతు లింగయ్య,మోగుదాల ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య...



**చండూరు రూరల్,23అక్టోబర్,(ప్రభాతవార్త):** ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చండూరు మండల పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ ఎన్.వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం చండూరు మండలం,కస్తాల గ్రామంలోని మెందువారిగూడెంకు చెందిన నంద్యాల నర్సిరెడ్డి(48) ఆర్థిక ఇబ్బందుల కారణంగా మనస్తాపానికి గురై బుధవారం రాత్రి పురుగులమందు సేవించి మరణించినట్లు తెలిపారు.మృతుడి కుమారుడు కిరణ్‌కుమార్‌రెడ్డి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా నటుడు ప్రభాస్ జన్మదిన వేడుకలు

**హుజూర్ నగర్ టౌన్, (ప్రభాతవార్త) :**



హుజూర్ నగర్ పట్టణంలో సినీనటుడు హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు గురువారం ఆయన అభిమానులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ కేక్ కట్ చేసి సంబ రాలను నిర్వహించడం తోపాటు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అభిమానులు బబ్లు, అబ్దుల్, శివ, మాధవ్, హనుమంతు, చోటు, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు సరైన భోజనం అందించండి

**మోటకొండూర్, అక్టోబర్ 23, (ప్రభాతవార్త):** మోటకొండూర్ మండలం జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల కళాశాలలో గత కొంతకాలంగా విద్యార్థినిలు భోజనం సరిగా తినక చాలా ఇబ్బందులు పడుతున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావుకు గురువారం భారతీయ జనతా యువ మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మహాత్మ జ్యోతీరావు గురుకుల కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు గత పదిహేడు రోజులుగా వంటమాస్టర్ లేకుండా వారి కింద పని చేసే మహిళలతో వంటలు చేయిస్తున్నారని వారికి వంట సరిగా చేయకపోవడం వల్ల ఉడికీఉడకని అన్నం తినలేక పోతున్నారని,ఉడికి ఉడకని అన్నం తిని పిల్లలు అనారోగ్యానికి గురై చాలామంది విద్యార్థులు ఇంటిబాట పట్టారని అన్నారు.కనీసం విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని,స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గోడలపై బోడులకే మెనూ పరిమితం అయిందని కాంట్రాక్టర్ పై తగినచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చందా మహేందర్, దయ్యాల కుమారస్వామి, కొలిచిలిమా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం జాడలేదు...బోనస్ ఊసులేదు...పంట కొనుగోలు దిక్కే లేదు

**సీసీఐ కేంద్రాల ఆలస్యం పట్ల మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆవేదన**

**చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమం జాడలేదు, సన్నవడ్ల బోనస్ ఊసులేదు, పండిన పంటను కొనుగోలు చేసే దిక్కే లేదని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామం లోని పత్తి చేనులను ఆయన బీఆర్ఎస్ పార్టీ నాయకు లతో కలిసి గురువారం సందర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షం గా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి సీజన్ ప్రారంభమైనా ఇప్పటికీ సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదని, అకాల వర్షాలతో పత్తిని నిల్వ చేయలేక రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పత్తి కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తుందో వెంటనే చెప్పాలని ప్రశ్నించారు. రైతులను దళారుల చేతుల్లోకి నెట్టేందుకే ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కొనుగోలు కేంద్రాలు





ఏర్పాటు చేయడంలో ఆలస్యం చేస్తోందని ఆయన విమర్శించారు. రైతులు నష్టపోతున్నా ప్రభుత్వం మాత్రం దళారులను ప్రోత్సహిస్తోందని ఆరో పించారు. కేసీఆర్ హయాంలో రైతులకు లాభం కలిగే విధంగా పంటలకు సరైన మద్దతు ధర ఇచ్చి, సమయానుకూలంగా కొనుగోలు చర్యలు చేపట్టే వారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందుల్లోకి నెట్టేస్తోందని వ్యాఖ్యా నించారు. రైతుల ప్రయోజనాల కోసం ఒక్క రోజైనా ముఖ్యమంత్రి చొరవ చూప లేదన్నారు. ఎరువులు సరఫరా చేయడంలో విఫలమై, మద్దతు ధర ఇవ్వడంలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా పత్తిని వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా కేంద్రంలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎంపీలు కూడా ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, మర్రి జలెంధర్ రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రమణారెడ్డి, రుద్రారపు భిక్షం, పొట్లపల్లి చిన్నస్వామి, బాలగోని బాలరాజు, దేవరపల్లి సత్తిరెడ్డి, అరూరి శ్రీశైలం, బండారు లక్ష్మయ్య, వలిగొండ రామచంద్రం, రూపని దుర్గయ్య, ఆవుల జానయ్య పాల్గొన్నారు.




# విద్యాభివృద్ధికి దివీస్ సహకారం అభినందనీయం

**నోట్‌బుక్స్, బ్యాగులు పంపిణీ చేసిన ఎంఈఓ సైదానాయక్**



**చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ సహకారం అభినందనీయం అని ఎంఈఓ పానుగోత్ సైదానాయక్ అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, ఏపూరు, పేరేపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుకుంటున్న 372 మంది విద్యార్థులకు రూ. 7.17 లక్షలతో దివిస్ ల్యాబొరేటరీస్ లిమిటెడ్ సంస్థ సమకూర్చిన నోట్‌బుక్స్, బ్యాగులు గురువారం గుండ్రాంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు దివీస్ సంస్థ ఉచితంగా నోట్‌బుక్స్, బ్యాగులు అందించడం గర్వకారణమన్నారు. ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి కృషి, ప్రతిభతో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి, హేమలత, మెహన్‌రెడ్డి, అంజయ్య, పాండు, దివీస్ ప్రతినిధులు యన్. సాయికృష్ణ, వి. వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్...!!**

**ప్రభాతవార్త నకిరేకల్ అక్టోబర్ 23** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నకిరేకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం నడిగూడెం గ్రామంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభల కడపత్రమును ఆవిష్కరించి ఈనెల 25/10/ 20 తారీకున చిట్యాల పట్టణం లో నాలుగవ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం మహాసభలను జయప్రదం చేయాలని సభ్యత్వం నమోదు కార్యక్రమం కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ గీతా వృత్తి చాలా ప్రమాదకరమైన చేతి వృత్తి నానాటికీ అడుగంటే పరిస్థితి ఏర్పడినది నేటి యువత



వృత్తిపైన ఆధారపడకుండా వేరే పనులపై ఆసక్తి చూపుతున్నారు ముఖ్యంగా మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమనగా 560 జీవోని అమలు చేయాలని లేక ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కొనుగోలు చేసి అట్టి భూమిలో తాటి ఈత, ఖర్జూర, పొట్టి వంగడాలను ప్రభుత్వమే సొసైటీలకు అందజేయాలి వాటి యొక్క సంరక్షణ బాధ్యత ప్రభుత్వం చేపట్టాలి యువతి యువకులకు ప్రోత్సహించే సంక్షేమ పథకాలు అమలు చేయాలి. ప్రతి జిల్లా కేంద్రంలో నీరా ప్రాజెక్టును నెలకొలపాలి అట్టి బాధ్యత గౌడ కులస్తులకే అప్పగించాలి. గీత కార్మికులకు నెలకు 5000 పెన్షన్ తాడి కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించాలి. 2023 నుండి పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేసియాలను వెంటనే విడుదల చేయాలి. ముఖ్యంగా ప్రభుత్వము ఎన్నికల సందర్భముగా ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష కార్యదర్శులు కొప్పుల అంజయ్య, గుడుగుంట్ల బుచ్చి రాములు, మాదారామరాజు, మాధ వెంకట్, మాద లింగస్వామి, రాచకొండ యాదగిరి, మాద నరసింహ, మాత సత్యనారాయణ, మాద అభినంద్, అనంతుల నాగరాజు, రాచకొండ చిన్న సత్తయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన మండలి చైర్మన్ గుత్తా దంపతులకు ఘన స్వాగతం

**శంషాబాద్ విమానాశ్రయంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో ఘన ఆహ్వానం**

**చిట్యాల రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** బార్బడోస్ దేశంలో జరిగిన 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్ అనంతరం స్టడీ టూర్లో భాగంగా ఇటలీ దేశంలో పర్యటనను విజయవంతంగా ముగించుకుని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గురువారం



శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. గత నెల 6 నుండి సుమారు 17 రోజుల విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించిన మండలి చైర్మన్ దంపతులకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్య గౌడ్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు తేరటుపల్లి హనుమంతు, మున్సిపల్ కోఆప్టెడ్ మాజీ సభ్యుడు పాటి మాధవరెడ్డి, నాయకులు జనపాల శ్రీను, బోయ స్వామి, మర్రి రమేష్, శంకరయ్య, గుండె రవి తో పాటు ఉరుమడ్లకు చెందిన పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు ఆయనను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

# గీత కార్మిక సంఘం మహాసభలను విజయవంతం చేయాలి

**తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దండేంపల్లి శ్రీనివాస్**

**కట్టంగూర్, అక్టోబర్ 23, ప్రభాతవార్త,** కట్టంగూరు మండల కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్మారక భవనంలో జరిగిన తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు దండేంపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. చిట్యాల మండల కేంద్రం లో ఈనెల 25 వ తేదీన జరుగు నల్గొండ జిల్లా 4 వ కేజీకేయస్ జిల్లా మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూరాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ కు ప్రభుత్వం 5వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, ప్రతి సొసైటికి 5 ఎకరాల భూమి ఇవ్వాలని ఉన్న 560 జిబో అమలు చేయాలని , కల్లులోని పోషకాలను, ఔషద గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలని, నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి కేంద్రములో నెలకొల్పాలని, గౌడ యువతి



యువకులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మద శ్రీను, గౌరవ అధ్యక్షులు చౌగోనీ లింగయ్య, ఉపాధ్యక్షులు పనస యాదయ్య, ఆకుల శంకరయ్య, ఉపాధ్యక్షులు సురిగి సత్తయ్య, సహాయ కార్యదర్శి వేముల సైదులు, కోశాధికారి నీలం అంజయ్య, అనంతుల నరసింహ, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రజకులను ఎంబీసీలుగా గుర్తించాలి

**చిట్యాల, అక్టోబర్ 23, ప్రభాతవార్త**

సామాజికంగా, రాజకీయ, ఆర్థిక, విద్యా పరంగా అత్యంత వెనుకబడిన రజకులను ఎంబీసీలుగా గుర్తించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు చెర్కు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారుల సంఘం 25 వ వార్షికోత్సవం సందర్భంగా జెండా ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వృత్తిదారుల హక్కుల కోసం, ఆత్మ గౌరవం, ఉపాధి కోసం నిరంతరం రజక వృత్తిదారుల సంఘం పనిచేస్తుంది అని అన్నారు. బిసి డిక్లరేషన్ లో రజక వృత్తిదారుల కు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు అక్కెనపల్లి నాగయ్య, పాలమాకుల అర్జున్, రుద్రారపు పెద్దులు, నలపరాజు శేఖర్, రాములు, సైదులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నవంబర్ 4 న జరిపే వృత్తిదారుల సంఘం చిట్యాల మండల మహా సభ కరపత్రాలు విడుదల చేశారు.



# జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ డిప్యూటేషన్ రద్దుచేయాలి

జిల్లా కలెక్టర్ లను సైతం పక్కదారి పట్టించిన గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయ అధికారులు

డిప్యూటేషన్లకు కేంద్ర బిందువుగా మారిన నల్లగొండ జిల్లా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు

ఖమ్మంపాటి శంకర్



**నల్గొండ టౌన్ అక్టోబర్ 23, ప్రభాతవార్త:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో డిటిడిఓకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు ఖమ్మం పాటి శంకర్, జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ మాట్లాడుతూ.. ట్రాన్స్ఫర్ నిబంధనలకు విరుద్ధంగా ఒక వ్యక్తికి లాభం చేకూర్చే విధంగా నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను పక్కకు పెట్టి తెలంగాణ ప్రభుత్వం బదిలీలపై నిషేధం విధించినప్పటికీ షిఫ్టింగ్ పేరిట వేరే ఇతర జిల్లాకి బదిలీ చేసినట్లుగా చూపిస్తూ మరల నల్గొండ జిల్లా కార్యాలయానికి తీసుకురావడం వెనుక మతలబు ఏమిటి అన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా షిఫ్టింగ్ పద్ధతిలో డిప్యూటేషన్ పై అవినీతి ఆరోపణలు ఉన్నా కానీ నల్గొండ జిల్లా కు తీసుకువచ్చి, ఉద్యోగుల సర్వీస్ వ్యవహారాలలో కీలకమైన ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ని తిరిగి అతనికే అప్పజెప్పడం వెనుక జరిగిన లావాదేవీల వ్యవహారం ఏంటన్నారు.ఎండి అతిక్ సీనియర్ అసిస్టెంట్ నల్గొండ జిల్లాలో అతని డిప్యూటేషన్ తక్షణమే రద్దు చేయాలని, రెగ్యులర్ పోస్టు సూర్యాపేటకు పంపించి అక్కడ కనీసం రెండు మూడు రోజులు కూడా విధులు నిర్వహించకుండా నల్లగొండ, సూర్యపేట జిల్లా కలెక్టర్లను సైతం మోసం చేస్తూ తిరిగి నల్గొండ గిరిజన సంక్షేమ కార్యాలయంలో అక్రమ డిప్యూటేషన్ ద్వారా రావడం జరిగిందన్నారు. తక్షణమే ఆ డిప్యూటేషన్ రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లా గిరిజన శాఖలో రెగ్యులర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టు ఖాళీగా లేనప్పటికీ, మాడ విభాగం సీనియర్ అసిస్టెంట్ పోస్టు శాంక్షన్ అయి ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ పద్ధతిలో 2018 మలో యాదాద్రి భువనగిరి నుంచి నల్గొండ జిల్లాకి సీనియర్ అసిస్టెంట్ గా అప్పటి అధికారుల అండదండలతో వచ్చి, రెగ్యులర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టు లేనప్పటికీ, మాడా సీనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో విధులు నిర్వహిస్తూ, ప్రభుత్వం నుంచి రెగ్యులర్ ఎంప్లాయ్ 010 పద్దు కింద జీతం లేనప్పటికీ, ఉన్నతాధికారుల అండదండలతో యదేచ్చగా ప్రభుత్వాన్ని మోసం చేస్తూ రెగ్యులర్ ఎంప్లాయ్ సాంక్షన్ పోస్ట్ లేని స్థానంలో 8 సంవత్సరాల నుంచి జీతం తీసుకోవడం అనేది ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధమన్నారు. ఎండి అతిక్ సీనియర్ అసిస్టెంట్ కి సాంక్షన్ పోస్ట్ లేనప్పటికీ, మాడ విభాగంలో 010 పద్దు క్రింద జీతం ఇవ్వడంలో ప్రభుత్వం నుంచి ఏమైనా అనుమతి తీసుకున్నారా? నిబంధనల ప్రకారం గ్రాంట్ ఇన్ ఎయిడ్ పద్దు కింద జీతం ఇవ్వాలి..మరి ఇట్టి జీవితం సదరు సీనియర్ అసిస్టెంట్ కు ఇవ్వడానికి ప్రభుత్వం నుంచి ఏమైనా బడ్జెట్ ప్రతిపాదనలు 2018 లో గిరిజన శాఖ నల్గొండ నుంచి పంపినారా? సీనియర్ అసిస్టెంట్ ఎండి అతిక్ పై వచ్చిన అవినీతి ఆరోపణల పైన ఏ విధమైన చర్యలు తీసుకున్నారు? పత్రికలో వచ్చిన వరుస కథనాలలో జీతం ఆపినారని మళ్లీ వార్తా కథనాల ద్వారా తెలిసినది.. దీని ద్వారా సీనియర్ అసిస్టెంట్ అతిక్ గారిపై వచ్చిన ఆరోపణలు వాస్తవమని నిజ నిరూపణ అయినవి..మరి తక్షణ చర్యగా తెలంగాణ ప్రభుత్వం నుంచి ట్రాన్స్ఫర్స్ బ్యాన్ ఉన్నప్పటికీ, షిఫ్టింగ్ పేరుతో వేరే జిల్లాకి బదిలీ చేసి, మరల తక్షణమే ఇలాంటి అవినీతి ఆరోపణలు ఉన్న ఉద్యోగిని డిప్యూటేషన్ పై నల్గొండ జిల్లాకు వెంటనే తీసుకురావడం వెనక ఏ రకమైన ఆర్థిక లావాదేవీలు జరిగినాయి? ఒకవైపు గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఇటీవపనిష్మెంట్ చర్యగా సీనియర్ అసిస్టెంట్ పైన ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా, మరియు ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా షిఫ్టింగ్ పేరున రెగ్యులర్ పోస్ట్ ఉన్న జిల్లాకు ప్రభుత్వం నుంచి ట్రాన్స్ఫర్లు నిషేధం ఉన్నప్పటికీ హుటాహుటిన ప్లేసు షిఫ్టింగ్ పేరిట వేరే జిల్లాకు బదిలీ చేసి మళ్లీ హడావిడిగా అదే నోట్ ఫైల్ పైన నల్గొండ జిల్లాకు డిప్యూటేషన్ గా తీసుకురావడం వెనుక ఆంతర్యం ఏమున్నది. డిపార్ట్మెంట్లో కీలకమైన విభాగమైన ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ను నిర్వర్తిస్తూ గిరిజన శాఖ ఉద్యోగులను ప్రమోషన్లు, పనిష్మెంట్లు, విచారణలు, ఇంక్రిమెంట్లు, సరెండర్ లీవ్స్, స్కాలర్షిప్స్, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం, బిఎస్ స్కాలర్షిప్ తదితర అన్ని అంశాలకు సంబంధించిన సెక్షన్ నుతన గుప్పిట్లో పెట్టుకొని, అక్రమ పద్ధతిలో జీవో 140కి విరుద్ధంగా, సీనియర్ అసిస్టెంట్ సాంక్షన్ పోస్టు, నల్గొండలో లేనప్పటికీ, అందులో నియామకమై 010 పద్దు కింద రెగ్యులర్ వేతనము ను, 2018 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు దాదాపు ఏడు సంవత్సరాలుగా ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టించి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిగిరిజన సంక్షేమ శాఖ నల్లగొండ జిల్లా సీనియర్ అసిస్టెంట్ ఎండి అతిక్ పై వచ్చిన అవినీతి ఆరోపణల పై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే అతని ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్ ను నల్గొండ జిల్లాలో తొలగించి, ఇప్పటివరకు 010 వేతనం కింద పొందిన రెగ్యులర్ శాలరీని రికవరీ చేసి, అతని పూర్వ స్థానముకు పంపగలరని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మారుపాక కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటా

బిజెపి మండల నాయకులు గోలి. లింగస్వామి



**నల్గొండ ( మునుగోడు) ప్రభాత వార్త అక్టోబర్ 23** మునుగోడు మండలం ఇప్పర్తి గ్రామంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి నిరంతరం అండగా ఉంటానని మునుగోడు బిజెపి మండల నాయకుడు గోలి లింగస్వామి అన్నారు గురువారం మునుగోడు మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికె ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి తమ గ్రామంలో ఆర్థిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నాను స్పష్టం చేశారు. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో సంతృప్తిని వెలకట్టలేనిదని అన్నారు. అందుకే నాలాంటి యువకులంతా సేవారంగంపై అలవాటు పర్చుకోవాలని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఫలితాలతో ఎంతో సంతోషంగా ప్రజలందరూ ఉన్నారని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని అన్నారు.. త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రజలకు సేవ చేసే వారిని ఎన్నుకోవాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన నేను అండగా ఉంటానని స్పష్టం చేశారు

# మిల్లర్ల దోపిడి ఉపేక్షించేది లేదు

పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్



**నల్గొండ టౌన్ అక్టోబర్ 23, ప్రభాతవార్త:** రైస్ మిల్లర్ లు రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేసే క్రమంలో ఇష్టారీతిగా విక్రయాలు, కొనుగోళ్ళు చేయకూడదని, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. గురువారంఆయన మునుగోడులో ఉన్న రైస్ మిల్లుల ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. వడ్ల కొనుగోలు/సేకరణ విషయంలో అయోమయం, గందరగోళం, అనుమానాలకు తావిచ్చేలా పరిస్థితులకు ఆస్కారం ఉండకూడదని మిల్లర్లకు స్పష్టం చేశారు. రైతులు తెచ్చిన వడ్లకు మిల్లర్లు వారి ఇష్టానుసారం రేటు కట్టి ఇవ్వడం, ఫిర్యాదులకు దారి తీస్తున్నదన్నారు. ఏఏ ప్రాంతం నుంచి ఎందరు రైతులు వడ్లను తెచ్చి ఆయా మిల్లుల్లో ప్రైవేటుగా అమ్మిన, కొనుగోలు చేసిన రికార్డు పుస్తకాలను రఘునందన్ తనిఖీ చేశారు.

# ఎంజీయు ప్లేస్మెంట్ డ్రైవ్‌కు విశేష స్పందన



**నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 23** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యం లో ఫ్రాంక్లిన్ టెక్ లిమిటెడ్ హైదరా బాద్ సంస్థ సహకారంతో జరిపిన ప్లేస్మెంట్ డ్రైవ్ కు 220 మంది అభ్యర్థులు హాజరుకాగా 70 మందిని షార్ట్ లిస్ట్ చేసినట్టు ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా వై ప్రశాంతి తెలిపారు. ఐటి మరియు నాన్ ఐటి రంగాల్లో ఉద్యోగ నియామకాల కోసం జరిగిన కార్యక్రమంలో నల్లగొండ మరియు ఇతర జిల్లాల నుండి సైతం అభ్యర్థులు హాజరైనట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు డా శేఖర్, డా సత్యనారాయణ రెడ్డి, డా వెంకట్, ఫ్రాంక్లిన్ టెక్ సీఈఓ ఆర్ శివకుమార్, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు వేణు, ప్రతాప్, దివ్య, పృధ్వి, శ్రీకాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న సంఘాలకు బ్యాంకు లింకేజీ లోన్ మంజూరు

తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మన్యం రాములు

**దేవరకొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** బ్యాంకు నిబంధనలకు అనుగుణంగా అర్హత ఉన్న ప్రతి సంఘానికి బ్యాంకు లింకేజీ లోను మంజూరు చేయడం జరుగుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మన్యం రాములు అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో మండల సమాఖ్య కార్యాలయంలో దేవరకొండ, చందంపేట మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ లు , క్లస్టర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ లు, వివిధ గ్రామ సంఘాల విలేజ్ ఆర్గనైజ్ అసిస్టెంట్లకు సిబిఆర్ఎం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సమావేశానికి బ్యాంకు లింకేజీ డిపిఎం సోమయ్య హాజరైన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ రాములు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు, తిరిగి చెల్లింపు వంటి అంశాలపై చర్చించి, మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహిస్తామన్నారు. అలాగే రైతులు, విద్యార్థులు, పారిశ్రామిక రంగం, గృహ నిర్మాణానికి పెద్ద ఎత్తున రుణాలు అందిస్తున్నామని తెలిపారు. తమ బ్యాంకులో దాచుకున్న సొమ్ముకు పూర్తి భరోసా ఇవ్వడం వల్లే ఖాతాదారులు సేవలను



వినియోగించుకుంటున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు సహకరించి, బ్యాంకు ముందంజలో ఉంచాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లు విజయలక్ష్మి, జయప్రసాద్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీను, పర్మనాయక్, సత్యవతి, మంజుల, వివిధ గ్రామ సంఘాల విలేజ్ ఆర్గనైజ్ అసిస్టెంట్లు ముదిగొండ రామదాసు, శంకర్ , సేవ్య , విజయలక్ష్మి, ధనలక్షి మ్మ,స్వప్న , సంధ్య, తదితరులు ఉన్నారు.

# ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**దేవరకొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** దేవరకొండ మండలానికి చెందిన జర్పుల సీతారాం నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాదులో బి ఎన్ రెడ్డి నగర్ లో ఉన్న నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు . సీతారాం కుటుంబ ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆగ్రో ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం హైదరాబాదులోని హాస్పిటల్ కి వెళ్లి సీతారాం నాయక్ ను పరామర్శించి, వారి కుటుంబానికి రూ. 51000 ఆర్థిక సహాయం అందజేశారు. ముదిగొండ సైదులు, ఉట్కూరు శ్రీకాంత్, షేక్ జావిద్, మన్నెం లక్ష్మణ్, దోసపాటి రాజు, సుక్క కిషన్, నకిరే కంటి సైదులు, గులాం జాఫర్, ఎర్ర విజయ్ కుమార్, కంభంపాటి వెంకటేశ్వర్లు, బండారు సుధాకర్, గుండగాని యకస్వామి, చాట్ల అఖిల్, ఎరుకల నాగరాజు, జరుపుల రతన్ సింగ్ ఉన్నారు.



# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

***బీబీనగర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:***



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని కిసాన్ మోర్చా జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి అన్నారు. మండల బిజెపి అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గాదె లింగారెడ్డి ల ఆధ్వర్యంలో గురువారం మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో వరంగల్ రైతు డిక్లరేషన్ ఇచ్చిన హామీలు విస్మరించిందని అన్నారు. ప్రభుత్వం వచ్చి 22 నెలలు గడిచిన రైతులకు 500 రూపాయల బోనస్ రాలేదని, ఖరీఫ్ రబీ పంటలు కలిపి పదిహేను వేల రూపాయల రైతు భరోసా ఇవ్వలేదని, కౌలు రైతులకు 12000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా ని వెంటనే అమలు చేయాలని, తలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని, అమాలి డబ్బులు విడుదల చేయాలని, రైతు భరోసా డబ్బులు వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఇంజమూరి ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షులు సురకంటి జంగారెడ్డి, నాయకులు నీలం లక్ష్మణ్, కొలను లక్ష్మారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు బానోతు బాల్య నాయక్, కసగోని వంశీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్**

***గుండాల, అక్టోబర్ 23 ప్రభాతవార్త:***



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కిసాన్ మోర్చా పిలుపు మేరకు మండల బీజేపీ అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి కె. కృష్ణ, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య గుప్తాలు మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా గత పది సంవత్సరాలుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి రైతుకు 'కిసాన్ సమ్మాన్ యోజన' ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నా రు. దానిని ఇటీవలే రూ.6 వేల నుండి రూ.10 వేలకు పెంచడం రైతు పట్ల మోదీ గారికి ఉన్న గౌరవానికి నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పట్ల అదే గౌరవం తెలంగాణ ముఖ్యమంత్రికి లేదని,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్'లో ఇచ్చిన హామీలను విస్మరించిందని, అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచినా, 2 లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేయడంలో నిరక్ష ్యం చూపుతోందని వారు ఆరోపించారు .మండల పార్టీ అధ్యక్షుడు పింగళి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా వానకాలపు వరి కోతలు మొదలైన నేపథ్యంలో వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని,రుణమాఫీ ఇంకా లభించని రైతులకు వెంటనే మాఫీ చేయాలని. యాసంగి సీజన్‌లో కొన్న ధాన్యానికి బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు చేడ నాగయ్య, మండల వైస్‌ప్రెసిడెంట్, మండల ప్రధాన కార్యదర్శి కాప్పురి నాగిరెడ్డి, మండల కార్యదర్శి కుక్కల కృష్ణ, జిల్లా బీజేవైఎం ప్రతినిధి మచ్చ వివాక ర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు సింగారం సోమరాజు, బీజేపీ నాయకులు ఎర్రగొల్ల నరసింహ, యమగాని బాలయ్య, రొయ్యల ఉపేందర్, ఆవుల సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్**

***భువనగిరి రూరల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త :***



వరంగల్ డిక్లరేషన్ లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి జిల్లా శాఖ పిలుపుమేరకు గురువారం కిసాన్ మోర్చా పట్టణ,మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన అన్ని హామీలను విస్మరించి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఆంక్షలు లేకుండా 2 లక్షల రూపాయల వ్యవసాయ రుణమాఫీని చేస్తామని, 15 వేల చొప్పున మూడు పంటలకు రైతు భరోసా ఇస్తామని రైతులకు చెల్లించకుండా మోసం చేశారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యాసింగి సీజన్లో కొన్న ధాన్యానికి వెంటనే బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని,రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నిర్వహించకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మండల శాఖ అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్,మేడి కోటేష్, కిసాన్ మోర్చాక్ పట్టణ మండల అధ్యక్షులు తాడూరి బాలస్వామి,పడమటి మాణిక్యం రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బురి సురేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ గౌడ్, నాయకులు పాదరాజు ఉమాశంకర్, పట్నం కపిల్, వడ్డెబోయిన వెంకటేష్, మట్ట ఆంజనేయులు, వెంకటేష్ నాయక్, బూరుగు మణికంఠ, కొల్లోజు సతీష్, ఉడుత భాస్కర్, రత్నపురం శ్రీశైలం, ఎదగాని సంతోష్, మల్లికార్జున్, ఉషా కిరణ్, కనుకుంట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోరక్షకుని పై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలి

***భువనగిరి రూరల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త***

:గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోనుపై ఎంఐఎం కార్యకర్తలు కాల్పులు జరపడంతో తీవ్రంగా గాయపడడం పట్ల పోలీసుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంగా వారిని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ గురువారం పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తాలో ఎంఐఎం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ గోవు హిందువులకు తల్లి వంటిదని అటువంటి గోమాతను రక్షి ంచే సందర్భంగా గోరక్షకులు కాంగ్రెస్ ప్రభుత్వం లో తీవ్రమైన దాడులకు గురవుతున్నారని అన్నారు. ఎంఐఎం కార్యకర్తలు రెచ్చిపోయి దాదాగిరీ చేస్తూ తుపాకులతో బెదిరిస్తూ గోరక్షకుడు ప్రశాంత్ సింగ్ సోనుపై కాల్పులు జరపడం ప్రభుత్వ, పోలీసు వ్యవస్థ నిర్లక్ష్యాన్ని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్,పట్నం శ్రీనివాస్,ఆకవరం వై జయంతి,కోళ్ల బిక్షపతి, పట్నం కపిల్ ,రత్నపురం శ్రీశైలం, పట్టణ ప్రధాన కార్యదర్శులు రాళ్లబండి కృష్ణచారి, ఉడుత భాస్కర్, కొల్లోజు శ్రవణ్ కుమార్, తాడూరి బాల శంకర్, తాడూరి రాజు, ఉషా కిరణ్, నాగరాజు, ఎదగాలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త



## ఎయిమ్స్ డైరెక్టర్ గా అమిత అగర్వాల్

***బీబీనగర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త***



:బీబీనగర్ ఎయిమ్స్ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ప్రొఫెసర్ అమిత అగర్వాల్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఎయిమ్స్ ఇన్స్టిట్యూట్ అధ్యాపకులు సిబ్బంది స్వాగతం పలికారు అనంతరం అమిత అగర్వాల్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిమ్స్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం

***బీబీనగర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త:***



మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా న్యూక్లియస్ టీం గురువారం కుష్టు వ్యాధి స్క్రీనింగ్ నిర్వహణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు కుష్టు వ్యాధి లక్షణాలు, వ్యాధిని గుర్తించడం, చికిత్స పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాధవి, రూప, వైద్యాధికారి డాక్టర్ మోనిక, డిప్యూటీ ప్యారా మెడికల్ ఆఫీసర్ పి. శ్రీరాములు, పి. అనిత, మాధవి, రమేష్ నాయక్, ఆరోగ్యమ్మ, వసంత, గంగా లక్షి ్మ, ఇందిరా, అనురాధ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి

***రామన్నపేట, అక్టోబర్23 ప్రభాతవా***




మండలంలోని వెల్లంకి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న 330 మంది విద్యార్థులకు సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద దివిస్ కంపెనీ వారు సుమారు 2లక్షల రూపాయల విలువగల నోట్ బుక్స్, స్కూల్ బ్యాగులను సిఎస్.ఆర్ ఇన్చార్జి గోపి, సిబ్బంది వెంకటేశ్వర్లు గురువారం పంపిణీ చేశారు. విద్యార్థులకు దివిస్ కంపెనీ చేసిన సహాయానికి ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.సురేందర్ రెడ్డి, పి.మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం అన్నదాతకంట నీరు

మాడుగులపల్లి,అక్టోబర్ 23(ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో, రైతులు తెచ్చిన ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దయి, కళ్లాల్లోనే వడ్లు మొలకేత్తుతున్నాయని, అకాల వర్షం తో,ఆరు కాలం కష్ట పడి పండించి నోటికాడి కొచ్చిన పంట,కొనుగోలు కేంద్రం లో, అకాల వర్షానికి తడిసి ధాన్యం రాసుల నుంచి నీరు వస్తుండగా,రైతుల కంట కన్నీరు వస్తుందని, ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కూడా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో,ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు



కేంద్రం లో తడిసిన దాన్యాన్ని పరిశీలించిన సీపీఎం నాయకులు, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, పాదూరి గోవర్ధన తదితరులున్నారు.




# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం లోనిడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనం జమ్మిగడ్డ నందు సూర్యాపేట నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ మరియు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7న సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ పై జరిగిన దాడిని రాజ్యాంగంపై మరియు ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పరిగణిస్తూ దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్ నగరంలో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శనను మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తలపెట్టడం జరిగింది .ఈ ప్రదర్శనకు ప్రతి జాతీయ, రాష్ట్ర ,జిల్లా, మండల, నాయకులు తన సొంత గ్రామం నుంచి



100 మంది పైగా కార్యకర్తలను తరలించాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి పై చెప్పు విసిరిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు ,ఎర్ర వీరస్వామి, పాల్వాయి బాలయ్య, దైద శ్రీనివాస్, కళా నేత గంట బిక్షపతి, చెరుకుపల్లి సతీష్, మేడి కృష్ణ, యాతాకుల లింగన్న, గంగాధర లక్ష్మీ కాంత్, మోహన్ ,మొండి కత్తి మనోజ్ కుమార్,నరాల రాజు పాల్గొన్నారు

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కాంగ్రెస్ నాయకులు వద్దే శ్రీనివాస్ రెడ్డి

మాడుగులపల్లి, అక్టోబర్ 23(ప్రభాతవార్త



యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వద్దే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో, హుజూర్ నగర్ పట్టణంలోని, శ్రీ పేర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో యందు ఈనెల 25న నిర్వహించే మెగా జాబ్ మేళాకు మండల నిరుద్యోగ యువత హాజరై, జాబ్ మేళాలో పాల్గొని, ఉద్యోగ అవకాశాలు పొందాలని,జాబ్ మేళాలో పాల్గొనేందుకు మిర్యాలగూడ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని నిరుద్యోగ యువతను కోరారు.

# హాస్టల్ విద్యార్థినుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు

భువనగిరి రూరల్ అక్టోబర్ 23 ప్రభాతవార్త



:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత,జిల్లా అదనపు కలెక్టర్ ఎ.భాస్కర్ రావు సంయుక్తంగా గురువారం పట్టణ కేంద్రంలోని సింగన్నగూడెంలోని ఎస్.టి ఇంటర్, డిగ్రీ బాలికల వసతి గృహములను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి సరైన వసతుల లేమిని గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని హాస్టల్ ఇన్చార్జి కి ఆదేశాలు జారీ చేశారు.మెను ప్రకారం బాలికలకు అందించవలసిన ఆహారాన్ని ,శుభ్రమైన త్రాగు నీటిని అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ సందర్భంలో హాజరైన ఇంచార్జి జిల్లా హాస్టల్స్ అధికారిని సాహితితో మాట్లాడుతూ అల్పాహారం, భోజన,పాలు ఇతరముల సదుపాయాలపై జిల్లా వ్యాప్తంగా సమీక్షించి తగిన చర్యలను తీసుకోవాలని సూచించారు.

# వసతి గృహాల ఆకస్మిక సందర్శన

అడ్డగూడురు, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కంచనపల్లి కస్తుర్బాగాంధీ, మంగమ్మగూడెం బాలికల గురుకుల పాఠశాల వసతి గృహలను గురువారం మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ కోర్టు జడ్జి ఆదేశాలనుసారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, మౌలిక సదుపాయాల పరిశీలించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వసతి గృహం అడ్మిషన్ వివరాలను విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కోక సబిత, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హలో బి సీ... చలో హైదరాబాద్

మాడుగులపల్లి, అక్టోబర్ 23(ప్రభాత వార్త




42శాతం బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని 9 వ షెడ్యూల్లో చేర్చాలానే డిమాండ్ల తో, అక్టోబర్ 24 న, హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద, ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారధన్ మహారాజ్,జస్టిస్ ఈశ్వరయ్య,టీ చిరంజీవులు ఆధ్వర్యంలో తలపెట్టిన మహా ధర్నా ను, విజయవంతం చేయుటకు, బి సీలు భారీఎత్తున హాజరుకా వాలని,ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జిల్లా నగేష్ తెలిపారు.

# అయ్యప్పలకు అన్నదానం ప్రారంభం

మిర్యాలగూడ. అక్టోబర్ 23 ప్రభాతవార్త



పవిత్ర కార్తీకమాసాన్ని పురస్కరించుకొని అయ్యప్ప, శివ మాలధారణ చేసిన భక్తులకు ప్రతి ఏటా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ప్రారంభం అయింది. అశోక్ నగర్ అయ్యప్ప దేవాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని గురువారం మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ప్రారంభించారు. దాతల సహకారంతో అయ్యప్ప స్వాములకు మండల కాలం అన్నప్రసాద వితరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రెండవ రోజు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో 25వ వార్డు ఇన్చార్జి గోదాల జానకి రామ్ రెడ్డి, దైద శ్యామసుందర్ రెడ్డి, నాగునాయక్ లు స్వామివారి పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. భక్తులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వర్ రావు, సంఘసంస్కర్త గుడిపాటి నవీన్, నాయుడు గురుస్వామి, నాగరాజు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు

# ఏరియా ఆసుపత్రి టెండర్లు చేపట్టాలి

మిర్యాలగూడ. అక్టోబర్ 23 ప్రభాత వార్త

ఏరియా ఆసుపత్రి కార్మికుల నిర్వహణ టెండర్లు తక్షణమే చేపట్టాలని ఏ ఐ టీ యూ సీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాససమరద్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఏరియా ఆసుపత్రి శానిటేషన్. పేషంట్ కేర్, సెక్యూరిటీ విభాగం కార్మికుల గుత్తేదారు కాలపరిమితి ముగిసినందున వెంటనే కొత్త టెండర్లు పిలవలన్నారు. అదేవిదంగా కార్మికుల వేతనం రూ. 26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్టర్ కాలపరిమితి ముగిసినందున బకాయి వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందని, బకాయిలు చెల్లించి తక్షణమే టెండర్లు పిలవాలని కోరారు. కార్యక్రమంలో జానిమీయ, పద్మ, శ్రీనయ్య, వెంకటమ్మ, నాగమణి, మహేష్, అంజయ్య, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను పరిశీలించిన డీఈవో

అడ్డగూడూరు,అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని కోటమర్తి, డీ.రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం డీఈవో సత్యనారాయణ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదవడం రాయడం నేర్పించాలన్నారు.పాఠశాల పరిసర గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రపరిచేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నర్ర సబిత, ఎల్ డీప క్రాంతి కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్పి గా ఎంపికైన బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి

మాడుగులపల్లి, అక్టోబర్ 23(ప్రభాత వార్త

ఇటీవల వెలువడిన గ్రూప్ 1 ఫలితాలలో, డిఎస్పి గా ఉద్యోగం సాధించిన బుసిరెడ్డి శాంతన్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండడి శ్రీధర్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి లుమర్యాద పూర్వకంగా కలసి అభినందించారు. శాంతన్ కుమారెడ్డి తండ్రి బుసిరెడ్డి రవీందర్ రెడ్డి కూడా రాచకొండ ఏసీపీ గా విధులు నిర్వహిస్తున్నారు. తాజాగా వెలువడిన ఫలితాలలో శాంతన్ కుమార్ రెడ్డి,డిఎస్పి ఉద్యోగం సాధించడం తో కాంగ్రెస్ నాయకులు బంధు మిత్రులు, అభినందనలు తెలిపారు.



# పాఠశాలకు కంప్యూటర్ ప్రింటర్, మైకు బహుకరణ

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త : హుజూర్ నగర్ పట్టణం లోని ఎన్ఎస్పి క్యాంపులో గల ప్రాథమిక పాఠశాలకు రూ 40 వేల విలువైన కంప్యూటర్, ప్రింటర్ మైకును గురువారం ఎన్ఎస్పీ క్యాంప్ యోగా టీమ్ పట్టణ ప్రముఖులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు పామిచ్చిన ఆర్థిక సహకారం ఉపయో గపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకునే లా కృషి చేసి



రాణించాల న్నారు. పాఠశాల హెచ్ఎమ్ సుహాసిని మాట్లాడు తూ మైకు, ప్రింటర్ అందజేసిన దాతల ఉదారత్వాన్ని ప్రశంసించి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థు లకు స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్పీ క్యాంప్ యోగా టీ మ్ సభ్యులు మట్టపల్లి సత్యనారాయణ, గెల్లి రంగారా వు, గుం డా శ్రీనివాస్, పొలిశెట్టి. వెంకటే శ్వర్లు, తొడుపునూరి శేఖ ర్, బీర వెల్లి పిచ్చిరెడ్డి, ఉప్పాల రామకృష్ణారావు, ఆత్కూరి. ఆం జనేయులు, చేపూరి లక్ష్మణ రా వు, పసు మర్తి శ్రీనివాస్ రావు, బోగాల భాస్కర్ రెడ్డి, వుటుకూరి బాలాజి, పాపారావు గుండా భ ద్రయ్య, వల్లపుదాసు దుర్గయ్య, చేపూరి నరసింహారావు, గుడిపా టి అనిల్ కుమార్, ఏలూరి రాం బాబు, ఉప్పాల రామ్ నరేష్, పాఠశాల ఉపాధ్యాయులు నాగ మణి, అరుణ కుమారి సుధారా ణి, అరుణ ఎన్. శ్రీను, విద్యార్థు లు పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు పటిష్టమైన భద్రత ఏర్పాటు : ఎస్పీ

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 23, ప్రభాతవార్త : నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్ పట్టణంలో ఈనెల 25 న సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ నరసింహ ఈనెల 25న జాబ్ మేళా నిర్వహించ నున్న పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలను పరిశీలించి పోలీస్ అధికారులతో బందోబస్తు, పోలీసు భద్రత ఏర్పాట్లను చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వారీగా 20 వేలకు పైగా నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యే అవకాశం ఉందని అందుకే పూర్తిస్థాయి భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాకు రెండు రోజుల గడువు మాత్రమే ఉండడంతో అన్ని భద్రత ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని అన్ని విభాగాల పోలీస్ అధికారులను ఆదేశించా రు. ఉద్యోగమేళ కు హాజరయ్యే అభ్యర్థులకు సరైన మార్గాన్ని పోలీసు సిబ్బంది చూపించాలని అన్నారు. 250



ప్రైవేట్ కంపెనీల తో నిర్వహిస్తున్న ఈ ఉద్యోగ మేళా అవకా శాన్ని నిరుద్యోగ యువతీ యువ కులు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకు మార్, రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు చరమం ద రాజు, రామకృ ష్ణారెడ్డి, ప్రతాప్ లింగం, ఎస్సైలు మోహన్ బాబు, నరేష్, రవీందర్, బాబు, కోటేష్ ఉన్నారు.

# జాబ్ మేళా ఏర్పాట్లు పూర్తిచేయాలి : కలెక్టర్

హుజూర్ నగర్ టౌన్, అక్టోబర్ 23, ప్రభాత వార్త: ఈనెల 25న శనివారం హుజూర్ నగర్ లో నిర్వహించేగర్ ఉమ్మడి జిల్లా స్థాయి లో నిర్వహించే మెగా జాబ్ మేళా ఏర్పాట్లు సమర్థవంతంగా ఎలాంటి లోటుపాటు లేకుండా పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. హుజూర్ నగర్ పట్టణం లో ని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా ఎస్పి కే .నరసింహ తో కలిసి ఆయన పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంపెనీల వారీగా స్టాల్స్ కేటాయింపు ల వివరాలను అందజేయా లనీ సింగరేణి ప్రతినిధి చందర్ ను కలెక్టర్ ఆదేశిం చారు. జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద అభ్యర్థులు ఎక్కువగా నిలబడకుండా ఉద్యోగాల వారీగా ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల,



మార్కెట్ యార్డ్ , స్వర్ణ వేదిక పంక్షన్ హాల్ తో పాటు సమీపంలోని వెంచర్ లను పరిశీలించి పార్కింగ్ ఏర్పాటు చేసి అభ్యర్థుల కోసం కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద, భోజనాల వద్ద ఎవరికీ అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చూసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు సూచించారు. జాబ్ మేళా ప్రాంగణానికి అప్రోచ్ రోడ్లను వేయాలని, జాబ్ మేళాకు వచ్చి అభ్యర్థుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్స్, జిరాక్స్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, వర్షం వస్తే ఇబ్బందులు తలెత్త కుండా వాటర్ ప్రూఫ్ టెంట్ లను జాబ్ మేళా ప్రాంగ ణం, స్వర్ణ వేదిక పంక్షన్ హాల్ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. అధికారులు, జాబ్ మేళా నిర్వాహకులు వారి వారి విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ సమన్వయంతో పనిచేసి జాబ్ మేళా విజయవంతం చేయడానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి , ఆర్డీఓలు శ్రీనివాసు లు, సూర్యనారాయణ,డి ఎస్ పి ప్రసన్న కుమార్, సింగరేణి ప్రతినిధి చందర్, జిల్లా ఉపాధి కల్పనాధికారి శంకర్, జి ఎం ఇండస్ట్రీస్ సీతారాం నాయక్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్ నాయక్, మున్సిపల్ కమి షనర్ శ్రీనివాసరెడ్డి, సరోత్తం రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, చిం తల లక్ష్మ్ నారాయణ రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, గెల్లి రవి, తన్నీరు మల్లిఖార్జున్. తదితర నాయకులు పాల్గొన్నారు

# వైభవంగా సాయినాధుని పల్లకి సేవా ఉత్సవం

మేళ్ళచెర్వు అక్టోబర్ 23 ప్రభాత వా స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో కార్తీక గురువారం సందర్భంగా పల్లకి సేవా ఉత్స వములు, హారుతులు అన్న ప్రసాద వితరణ పలు పూజా కార్యక్రమాలు వైభంగా జరిగాయి.స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయములో గోదా భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో శ్రీ నగర్కాలనీలో వేంచేసియున్న శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయములో ప్రియా నగర్ లో



వేంచేసియున్న శ్రీకోదండరామాలయములో గురువారం కార్తీక మాసోత్సవ కార్యక్రమాలలో భాగంగా కార్తీక అభిషేకములు దీపారాధనలు, ఆకాశ దీప పూజలు, అనేక అర్చనలు, ఆరాధనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగెళ్ళ శంభిరెడ్డి, చాగం రెడ్డి శంభిరెడ్డి, కొంకపాక రాధకృష్ణ మూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, యాతవాకిళ్ళ భాను కిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాద చార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్ చక్రవర్తులు వెంకట ప్రసాద చార్యులు, చెట్లూరి వాసు దేవ చార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజీ వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారా చార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## అన్న ప్రసాద వితరణ



నేరేడుచర్ల అక్టోబర్ 23 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని శ్రీహరి హర పుత్రు అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం కార్తీకమాస అన్నప్రసాద వితరణ ను ప్రారంభించారు, స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మాలలు వేసుకున్న స్వాములందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, ప్రారంభం రోజు అయిన నేడు గుంజ తిరుపతి రావు అన్న ప్రసాద వితరణ చేశారు, కార్తీక మాసం మొత్తం అన్నప్రసాద వితరణకు దాతలు చేయూతనివ్వాలని ఆలయ కమిటీ కోరారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గురు స్వాములు చిన్న పల్లి శ్రీనివాస్ , చిట్యాల శ్రీనివాస్, బూజునురు సైదిరెడ్డి , ఒంటెద్దు ప్రభాకర్ రెడ్డి దుర్గారావు,యారవ సురేష్, దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డి, గుంజ సురేష్, సత్తిరెడ్డి , రాకేష్,రవి, గొడిశాల వెంకన్న, విజయ్ , మంగళగిరి కిషోర్ , శ్యాంసుందర్ రెడ్డి ,నాగార్జున రెడ్డి, మల్లారెడ్డి వెంకన్న,పోనుగోటి శ్రీను, కసిరెడ్డి రామ్ రెడ్డి, మచ్చ శ్రీను , గేల్లి రాంప్రసాద్, నాని, సుఖేందర్ , కొండ రాము, మహేష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హీరో ప్రభాస్ జన్మదిన సంబరాలు



నేరేడుచర్ల అక్టోబర్ 23 ప్రభాతవార్త

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జన్మదిన సంబరాలనునేరేడుచర్ల ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కాల్వ సైదులు నాయుడు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ స్థానిక వెంకట్రామా సినిమా థియేటర్ లో కేక్ కట్ చేసి. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 50 మంది గర్భిణీలకు,వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో ప్రభాస్ అభిమానులు దేవిరెడ్డి నాగిరెడ్డి,ఇంజమూరి అజయ్,మచ్చ శ్రీకాంత్,ఇంజమూరి శ్రీనివాస్, నన్నెపంగ ఉదయ్,కరుణాకర్ రెడ్డి, రామకృష్ణ,వీరబాబు పాల్గొన్నారు

## బాకీ కార్డు పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల అక్టోబర్ 23 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకురెండు లక్షల ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని గురువారం నేరేడుచర్ల గ్రంథాలయంలో నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ ఇవ్వాల్సిన ఉద్యోగ బాకీ కార్డు పోస్టర్ విడుదల చేశారు ,ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో నిరుద్యోగులు సత్తా చూపిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు దామోదర్ రెడ్డి ,వినోద్ మహేష్,ఖాసీం, క్రాంతి పాల్గొన్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా చేయడమే ప్రభుత్వధ్యేయం

**తుర్కపల్లి ,అక్టోబర్ 23 ప్రభాతవార్త:**

కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి,మాదాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గతంలో మహిళాసంఘాల సభ్యులకు నాలుగు వడ్ల కొనుగోలుకేంద్రాలు ఉండేవని,ఈసంవత్సరం మహిళలకు పెద్దపీట వేయాలని ఉద్దేశంతో 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళాసంఘాల ఆధ్వర్యంలో కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రైతులు నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతుధర పొందాలని అన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు నిర్వాహకులు,అధికారులు చూడాలని అన్నారు. ఈకార్యక్రమంలో డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,ఆర్డీవో కృష్ణారెడ్డి,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్‌రెడ్డి,తాసిల్దార్ దేశనాయక్,



ఎంపీడీవో లెంకల గీతారెడ్డి,కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, విద్యుత్ ఏఈ బిక్షపతి, ఎంపీఓ వెంకటేశ్వర్లు,ఎస్సై తక్యుద్దీన్,ఏటీఎం రమణ,ఏఈఓ తిరుమలరావు, నాయకులు దేవరూప్పల ఐలయ్య, భూక్య రాజారాం నాయక్, భాస్కర్ నాయక్, డొంకని వెంకటేష్ యాదవ్, రైతులు పాల్గొన్నారు.

# మల్లాపురంలో మధ్యాహ్న భోజనం,ఐకెపి కేంద్రాల కలెక్టర్ ఆకస్మిక సందర్శన

**యాదగిరిగుట్ట,అక్టోబర్23,ప్రభాతవార్త:** యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని గ్రామ పరిధిలోని ఐకేపి కేంద్రాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు గురువారం ఆకస్మికంగా పరిశీలించారు.జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధ్యాన్న భోజనం ని ఆకస్మికతనిఖీ లో పరిశీలించిన జిల్లాకలెక్టర్ మెనూ ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థులని అడిగారు.టీచర్స్ అందరూ రోజు వస్తున్నారా,10వ తరగతి విద్యార్థులకి సాయంత్రం ప్రత్యేక తరగతులు నడుస్తున్నాయ అని స్కూల్ ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు.

ఐ కే పి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని, అన్ని కుప్పలను మాయిచ్చర్ చెక్ చేసి తేమ శాతం వచ్చిన వాటిని వెంటనే తూకం వేసి లారీ లోడ్ చేసి మిల్లులకు తరలించాలని ఆలస్యం చేయొద్దుఅని అన్నారు. కొనుగోలు కేంద్రంలో కరెంటు సదుపాయం లేదని కల్పించాలని రైతులు కోరడంతో వెంటనే సంబంధిత కరెంటు ఎస్ఈ



కి ఫోన్‌చేసి సాయంత్రంలోపు విద్యుత్‌సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. రైతులు ఎవ్వరు కూడా దళారులకు ధాన్యం విక్రయించవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి మార్నింగ్ వాక్

**తుర్కపల్లి, అక్టోబర్ 23 ప్రభాత వార్త:**



ప్రజాసమస్యల పరిష్కారానికి మార్నింగ్‌వాక్ కార్యక్రమం దోహద పడుతుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేక దుష్ప్రచారాన్ని చేస్తున్నారని అన్నారు. గ్రామంలో 141 ఇందిరమ్మ ఇండ్లకు గాను 94 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు.10 ఇండ్లకు నాలుగులక్షల వరకు బిల్లుఅకౌంట్లో పడిందని అన్నారు గ్రామంలో ప్రాథమిక,ఉన్నతపాఠశాలలు భవనాలు అసంతృప్తిగా ఉన్నాయని వాటిని కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ ఇల్లు ఏదశలో ఉంది. ఎన్ని బిల్లులు మంజూరయ్యాయి. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.లబ్ధిదారులకు ఏదైనా సమస్య ఉంటే సంబంధిత అధికారులను పిలిచి పరిష్కరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లను త్వరత గతిన పూర్తి



చేసుకోవాలని,లబ్ధిదారులను కోరారు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మొదటగా పూర్తి చేసుకున్న ఇంటి యజమానికి యాట పొట్టేలుతో సహా,పట్టు వస్త్రాలను అందజేస్తామని అన్నారు.అనంతరం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలువుల మైసమ్మ తల్లి దేవాలయం వద్ద సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు,మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ,తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి, జిల్లాఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకని వెంకటేష్ యాదవ్, ఓబిసి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, పనగట్ల సుదర్శన్ గౌడ్,బొత్త రాములు, ఓబిసి మండలఅధ్యక్షుడు రామగోని వెంకటేష్ గౌడ్, యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, పవన్ రాజ్, మారగొని శ్రీరామ్మూర్తి, బోరెడ్డి మహిపాల్ రెడ్డి,గడ్డమీది నిఖిల్ గౌడ్,సముద్రాల వెంకటేష్,ఎలగల వెంకటేశ్వర్లు,బాలు యాదవ్,వంగ నారాయణరెడ్డి,గుర్రాల కనకరాజు, చాడ కరుణాకర్ రెడ్డి, మాడోత్తు సుధాకర్ నాయక్,విద్యుత్ ఏఈ బిక్షపతి,ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఎస్సై తక్యుద్దీన్,ఏటీఎం రమణ,ఏపీఓ ఎర్రనారాయణ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పట్టణంలో హోటళ్ల తనిఖీలు

ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన

**ఆలేరు,అక్టోబర్23,ప్రభాతవార్త:** ఆలేరుపట్టణ పరిధిలోని హోటళ్ల పై మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.భాను మేస్,ఆర్ ఆర్ బిర్యానీ సెంటర్ తదితర హోటళ్లలో శుభ్రత,ప్రమాణాల అమలు, లైసెన్స్ వివరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు హోటల్, షాప్ యజమానులకు ట్రేడ్‌లైసెన్స్ తప్పనిసరి అనిస్పష్టం చేశారు. పట్టణంలోని ప్రతి వ్యాపారసంస్థ ట్రేడ్‌లైసెన్స్ పొందాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. వ్యాపార సంస్థల ద్వారా ప్రజలకు అందజేసే ఆహారం పరిశుభ్రంగా ఉండాలని,ప్రభుత్వ నిబంధనలను పాటించి వ్యాపారం నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.



శ్రీనివాస్,మేనేజర్ బి. జగన్ మోహన్,బిల్ కలెక్టర్ ఏలియా, యాదగిరి బాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**ఆలేరు, అక్టోబర్ 23,ప్రభాతవార్త:**



ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే వరిధాన్యాన్ని విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుక కిష్టయ్య అన్నారు.గురువారం ఆలేరు మండలం శారజీపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఏపిఎం కవిత, ఆలేరు ఏపిఎం సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, ఏఈఓ భార్గవి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కాంతి నాగరాజు,మదర్ డైరీ డైరెక్టర్ బత్తుల నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు,ఐకెపి సెంటర్ నిర్వాహకులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపురం లో ఉచిత మెగా వైద్య శిబిరం

**రాజాపేట,అక్టోబర్ 23,ప్రభాతవార్త:**



రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆర్వీఎం హాస్పిటల్ సౌజన్యంతో గురువారం రఘునాథపురం గ్రామంలోని శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలిసంఘం భవన ఆవరణంలో ఉచిత వైద్య శిబిరంనిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 350 మందికి ఉచిత వైద్య పరీక్షలు చేసి వారికి అవసరమైన మందులను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీసర్పంచ్ గాడిపల్లి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలకు ఆర్వీఎం ఆసుపత్రి అందిస్తున్న ఉచిత వైద్య సేవలు వెలకట్ట లేనివి అన్నారు.మండలంలోని పరిసర గ్రామాలలో కూడా ఉచిత వైద్యశిబిరాలు ను ఏర్పాటు చేసి మరింత వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్వీఎం హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్, సార్లకనకయ్య, మేకల సంతోష్, శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బాలరాజ్,భోగ వెంకటయ్య,ఆడేపు సత్యనారాయణ,కటకం నాగేష్, బల్ల నరహరి, బింగి రమేష్,సామల భాస్కర్, బింగి గణేష్, ఎలగందుల శ్రీనివాస్,బింగి శివకుమార్,భోగ పాండురంగం,బొమ్మ కృష్ణమూర్తి, కుసుమ బాలకృష్ణ, బల్ల హరీష్,గోలి కిరణ్,ప్రజాప్రతినిధులు గ్రామప్రముఖులు పాల్గొన్నారు.

## మంత్రాల సుమన్ ఆర్థిక సాయం



**రాజాపేట,అక్టోబర్ 23,ప్రభాతవార్త:** రాజాపేట మండలం లోని బేగంపేట గ్రామం లో మంత్రాల సుమన్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన నీల నర్సింహులు కుటుంబానికి హార్థిక సహాయం గా 5000 ల రూపాయలు గురువారం అందచేశారు.ఈ కార్యక్రమం లో చిగుర్ల లింగం, నీల మల్లయ్య,మూల హరినాద్,నిల ఉప్పలయ్య,జెల్ల వెంకటయ్య, గౌర వినయ్,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పత్తి అమ్మకంపై స్లాట్ బుకింగ్ పైన రైతులకు అవగాహన

*తిరుమలగిరి అక్టోబర్ 23 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో పత్తి పంటను పండించే రైతులకు పత్తి అమ్ముకొనుట కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి సిహెచ్ నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని రైతులు ప్రతి ఒక్కరు పత్తి అమ్ముకొనుకుటకు రైతులు కపాస్ కిసాన్ యాప్ లో ఏ విధముగా స్లాట్ బుక్ చేసుకోవాలో తెలుసుకోవాలని ఆయన సూచించారు ప్రతి ఒక్క రైతు ఏఈవోలు చెప్పిన విధంగా మొబైల్ నెంబరు లింకు చేసుకోవాలని మొబైల్ నెంబర్ లింకులేని రైతులకు ఏ విధముగా మొబైల్ అప్డేట్ చేసుకోవాలనేది వారు తెలియజేశారు రైతులు మొబైల్ నెంబరు అప్డేషన్ కు వి మండల పరిధిలోని ఏఈఓ ల ను సంప్రదించవలసినదిగా సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకట్ రెడ్డి రైతులు ఇతర రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి అక్టోబర్ 23 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలోని మాలిపురం గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 20 లక్షల రూపాయల తో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గురువారం నాడు శంకుస్థాపన చేశారు తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో పాదమిక ఆరోగ్య కేంద్రానికి 20 లక్షల అంచులతో శంకుస్థాపన కార్యక్రమం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో ప్రజలకు వైద్యం అందడానికే రేవంత్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇలాంటి సబ్ సెంటర్ల ద్వారా ఇక్కడి ప్రజలు తిరుమలగిరి మండల కేంద్రం వరకు రానవసరం లేకుండా ఇక్కడే వైద్యం చేయించుకోవచ్చని ఆయన అన్నారు ఇలాంటి అవకాశాలను ఈ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై నరేష్ కార్యనిర్వాహణ అధ్యక్షులు జమిలాల్ తాసిల్దార్ హరిప్రసాద్ డాక్టర్ వందన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్ పేరాల వీరేష్ చాగంటి రాములు పొంగాల దానయ్య పట్టాపురం సుధాకర్ వంశీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు చూడాలలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*సూర్యాపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త:*

కాటన్ మిల్లుల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు పత్తి కొనుగోలు చేసేలా చూడాలని, కిసాన్ కపాస్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి సూచించారు.గురువారం ఆయన సూర్యాపేటమండలం,బాలెంలలోని మంజిత్ కాటన్ ఫ్యాక్టరీ ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.తోక లిసి,సందర్శించారు.మాయిచర్ మిషన్ ద్వారా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు.ఈ సంవత్సరం సి సి ఐ నూతన పద్దతిలో పత్తి కొనుగోలు చేయాలని సూచనలు చేసిందని ,కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని పత్తిని విక్రయించుకోవచ్చని తెలిపారు. కిసాన్ కపాస్ యాప్ ద్వారా గ్రామాల వారీగా రైతులు ఎలా స్లాట్ బుక్ చేసుకోవాలో వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని, జిల్లాలోని పత్తి రైతులు అందరు చరవాణి నంబర్లు అప్ డేట్ చేయాలని చెప్పారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ఉపకేంద్రాలు



*:ఎమ్మెల్యే నాగారం అక్టోబర్ 23 ప్రభాత వార్త.*


ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు గురువారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తుందని సూచించారు నియోజకవర్గ అభివృద్ధిని 1800 కోట్ల రూపాయలతో చేస్తున్నట్లు పేర్కొన్నారు రైతులు పండించే ధాన్యానికి మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు ప్రజలకు అందుబాటులో వైద్యాన్ని ఉంచే అందుకే ఈ ఉప కేంద్రాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య యాదవ్ మండల నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి వడ్లకొండ వేణు వడ్లకొండ వెంకన్న బుక్క అంజయ్య బుక్క శ్రీనివాస్ పీహెచ్సీ డాక్టర్ జనగంధుల నాగరాజు హర్షవర్ధన్ మండల వ్యవసాయ అధికారి కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాపేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

*తుంగతుర్తి . అక్టోబర్ 23.ప్రభాత వార్త.*

పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. గురువారం మండల పరిధిలోనివెలుగు పల్లి . తుంగతుర్తి గ్రామలలోహెల్త్ సబ్ సెంటర్ లను, తుంగతుర్తి లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించి మాట్లాడుతూ గత 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. 15వ ఆర్థిక సంఘం నుండి విడుదలైన 20 లక్షల రూపాయలతో మండల కేంద్రంలో అలాగే 20 లక్షల రూపాయలతో వెలుగు పల్లిలో ప్రాథమిక ఆరోగ్య హెల్త్ సబ్ సెంటర్ లనునిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో విద్యా, వైద్య రంగాల బలోపేతం కోసం కృషి చేస్తుందన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలో సిసి రోడ్లను ప్రారంభించారు అలాగే చాలా గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందని, త్వరలో పూర్తి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం,ఎంపీడీవో శేషు కుమార్, పంచాయతీరాజ్ డిఇ లింగా నాయక్, ఏఈ మహేష్, టిపిసిసి సభ్యులు గుడిపాటి నరసయ్య,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, దొంగరి గోవర్ధన్, సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, ఉప్పుల రాంబాబు యాదవ్, పెద్ద బోయిన అజయ్, కొండ రాజు,గంగరాజు, వెలుగుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు వాసం వెంకన్న, మాజీ ఎంపిటిసి ఆంగోతు సోమ్లు నాయక్, గ్రామ కార్యదర్శి దుబ్బాక రఘు,దాసరి శ్రీను, కలకోట్ల మల్లేష్, ముత్యాల వెంకటేశ్వర్లు, వీరబోయిన రాములు, సుమన్, రమేష్,,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఉపాధి హామీ పనులపై సమీక్ష

*.నూతనకల్.. అక్టోబర్ 23 ప్రభాత వార్త.*

.జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్ ఉపాధి హామీ పనులపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పనులు,ఈకేవైసీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఎంపీ ఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు,ఈసి,టి ఎ లు, కంప్యూటర్ ఆపరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామ పరామర్శ

*నాగారం అక్టోబర్ 23 ప్రభాతవార్త.*

మండల పరిధిలోని పసునూరి గ్రామానికి చెందిన చిత్తలూరి గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గురువారం బాధితుడి కుటుంబాన్ని పరామర్శించి గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్దన్ ఎల్సోజు నరేష్ మండల పార్టీ అధ్యక్షులు తో డుసు లింగయ్య యాదవ్ ఉపాధ్యక్షులు పంది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కమటం శ్రీనివాస్ మామిడి నాగయ్య పొదిల నరేష్ మామిడి సోమయ్య పొదిల వెంకన్న పత్తేపురం నరేష్ తోడుసు గంగరాజు పత్తేపురం రాకేష్ సుదగాని ఉపేందర్ కే వెంకన్న నరాల బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

# జాజిరెడ్డిగూడెం మండలంలోని వివిధ గ్రామాల్లో ఐకేపీ కేంద్రాల ప్రారంభం

*జాజురెడ్డిగూడెం అక్టోబర్23(ప్రభాత వార్త )*

మండలంలోని ఉయ్యాలవాడ, లోయపల్లి, కోడూరు, జా జిరెడ్డిగూడెం, అర్వపల్లి గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మా ట్లాడుతు రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు ఇచ్చే బోనస్ కూడా పొందాలని అదే విధంగా సమాఖ్య సభ్యులు ఎలాంటి అవకతవకలు లేకుండా రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు సిబ్బంది సమన్వయంతో ఉండి రైతులకు సూచనలు ఇస్తు సహకరించాలని అన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులు తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. కుంచమర్తి, ఉయ్యాలవాడ ఐకేపీ కేంద్రాలను ఎంపీడీఓ గోపి ఏపీఓ రాంబాబు మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కోడూరు, లోయపల్లి ఐకేపీ కేంద్రాలను ఏపీవో ప్రారంభించారు.

# అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

*.నూతనకల్.. అక్టోబర్ 23 ప్రభాత వార్త.*



.కాంగ్రెస్ మంత్రులపై భువనగిరి ఎంపీ పై తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తుంగతుర్తి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు అన్నారు.గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కిషోర్ కుమార్ నీవు నల్లగొండ నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డి సొంత నియోజకవర్గం తుంగతుర్తికి వచ్చి శాసనసభ్యులుగా పోటీ చేశారని అది గుర్తుంచుకొని మాట్లాడాలని అన్నారు.మీ తాటాకు చప్పుల్లకు ఎవరు భయపడరని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు మిమ్ములను నమ్మే పరిస్థితి లేదని,పది సంవత్సరాల మీ పాలన చూసి విసిగిపోయి ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారని ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న ప్రజా ప్రతినిధులపై మరొకసారి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే సహించేది లేదని హెచ్చరించారు

# ధాన్యం ను మార్కెట్లో విక్రయించి మద్దతు ధర పొందాలి

*చౌటుప్పల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



రైతులు పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పేర్కొన్నారు. మండలంలోని దండు మల్కాపురం, అల్లాపురం, ఎనగంటి తండా, దేవలమ్మ నాగారం, మసీదుగూడెం గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందుల రైతులు ధాన్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలలో పోసిన ధాన్యం కుప్పలపై కవర్లు కప్పుకోవాలని, రైతులు ప్రభుత్వ నిబందనల ప్రకారంగా నాణ్యమైన ధాన్యమును మార్కెట్ యార్డ్ కు తీసుకొని వచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, దేవాలయల చైర్మన్లు చిలకూరి మల్లారెడ్డి, మల్కాజ్గిరి బాబు, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, పంచాయతీ కార్యదర్శి పాల్వాయి రమాదేవి, సభ్యులు చప్పిడి సంజీవరెడ్డి, గౌస్ ఖాన్, బోయ వెంకటేష్, పబ్బు శ్రీకాంత్, చిమ్మల వెంకట్ రెడ్డి, నవీన్ గౌడ్, సుర్వి వెంకటేష్, మర్రి రాజీరెడ్డి, కరెంటోతూ శంకర్ నాయక్, ఏపీఎం యాదయ్య, సీసీ కల్పన, ఏఈవో శ్రావ్య, నాయకులు బోయ దేవేందర్, రామస్వామి లచ్చిరెడ్డి, అర్ద వెంకట్ రెడ్డి, అత్తాపురం భూపాల్ రెడ్డి, మునుకుంట్ల రాజు గౌడ్ జొన్నగంటి బొమ్మ మైసయ్య, కృష్టయ్య తదితర రైతులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూరిబా మార్చడం తనిఖీ చేసిన జడ్జి వైష్ణవి మహంతి

*చౌటుప్పల్ అక్టోబర్ 23 ప్రభాతవార*



చౌటుప్పల్ మండలంలోని కస్తూరిబా పాఠశాలను గురుఎరంమండల్ లీగల్ సర్వీస్ అథారిటీ చౌటుప్పల్ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జ్ చౌటుప్పల్ మహతి వైష్ణవి సందర్శించడం జరిగింది. వసతి గృహంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు ఉంటున్న రూమ్స్, పరిసరాలను వారు తినే ఆహారాన్ని స్వయంగా వెళ్లి పరిశీలించడం జరిగింది. అదేవిధంగా వారికి అందిస్తున్న ఆహార పదార్థాలను మరియు వైద్య సదుపాయాలను తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న మండల లీగల్ సర్వీస్ అథారిటీకి వారి సమస్యలను తెలుపగలరని అన్నారు.

## వ్యవసాయ పనిముట్లు సద్వినియోగం చేసుకోవాలి

*నారాయణపురం అక్టోబర్ 23 ప్రభాతవార*



మండలంలోని కొత్తగూడెం గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు అయిన వ్యవసాయ పనిముట్లు టర్పాలిన్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ విడర్స్ ను అదనపు పీడీ సురేష్ గురువారం పంపిణీ చేశారు. అనంతరం గ్రామ నర్సరీని పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమోద్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ మమత, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇనాయత్ అలీ, జిపి స్పెషల్ ఆఫీసర్ మమత, వాటర్షెడ్ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన మహిళపై ఎయిమ్స్

*బీబీనగర్, అక్టోబర్ 23 ప్రభాతవార్త*

:అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చిన మహిళపై ఎయిమ్స్ సిబ్బంది దాడిచేసారని ఆరోపిస్తూ భాదిత మహిళ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగిచెర్ల, శ్రీనివాస్ నగర్ కు చెందిన తేజావత్ విజయ ఆనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవడానికి బుధవారం మద్యాహ్నం ఆసుపత్రికి వచ్చింది. ఆసుపత్రిలో ఓపి తీసుకుంటుండగా కౌంటర్లో ఉన్న ఓపి ఆపరేటర్ అకారణంగా బూతులు తిడుతూ సెక్యూరిటీని పిలిచి బయటకు నెట్టివేసారని, అక్కడ ఉన్న మహిళా సెక్యూరిటీ కొట్టిందని నాపై దాడి చేసిన సిబ్బందిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని కోరుతూ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు భాదిత మహిళ తెలిపింది.

## కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన గొంగిడి దంపతులు



*భువనగిరి ,అక్టోబర్ 23 ప్రభాతవా*

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు ను గురువారం ఆయన ఎర్రవెల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు కలసి తమ రెండవ కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు వారికి ఆశీస్సులు అందజేశారు.

# చౌటుప్పల్ వార్త

## ఆర్డీవో కు వినతి

*చౌటుప్పల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో ఉన్న రసాయన పరిశ్రమలలో బట్టలు శుభ్రం చేసే పనులను స్థానిక రజక కులవృత్తిదారులకే అప్పగించి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రజక వృత్తిదారుల సంఘం మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు బాతరాజు యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి సామకూర యాదయ్య, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు కానుగు బాలరాజు, ప్రధాన కార్యదర్శి లు బాతరాజు దశరథ, మలిగే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, అక్టోబర్ 23 ప్రభాతవార్త.*



చౌటుప్పల్ పట్టణంలోని రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో మున్సిపాలిటీ తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద కాంగ్రెస్ కుటుంబాలకు గురువారం ట్రస్ట్ ప్రతినిధులు ఆర్థిక సహాయం చేశారు. చౌటుప్పల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోశిక నాగరాజు భార్య గోశిక చంద్రకళ కు రూ. 15వేలు, స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన కందగట్ల వెంకటాద్రి కి రూ. 15వేలు, నేలపట్ల గ్రామానికి చెందిన యనమల్ల లావణ్య కు రూ. 15వేలు, తూర్పు గూడెంకు చెందిన యాట నాగరాజు కు రూ. 15వేలను ట్రస్ట్ ప్రతినిధులు జీంద్రు అంజిరెడ్డి, ఎంఏ ఖయ్యూం, నల్ల నరసింహ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్కా నరసింహ, మాజీ సర్పంచులు గుండు మల్లయ్య, సుర్వి నరసింహ, ఊదరి నరసింహ, నల్ల నరేందర్ రెడ్డి, చెన్నగొని అంజయ్య, సంజీవరెడ్డి, భీమిడి ప్రదీప్, బొడిగే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సరైన భోజనం అందించాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి

*భువనగిరి, అక్టోబర్ 23ప్రభాతవార*



మోటకొండూరు మండలంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలికల గురుకుల కళాశాలలో విద్యార్థినులు గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న భోజన సమస్యపై భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసింది. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థినులు అనేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతురావు ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగత 17 రోజులుగా కళాశాలలో వంటమాస్టర్ లేకపోవడంతో, వారి స్థానంలో పని చేసే మహిళా సిబ్బంది వంట,వడ్డింపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారన్నారు. సరైన వంట మాస్టర్ లేకపోవడం వల్ల విద్యార్థులు సరిగా భోజనం చేయలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. పాడైన ఆహారం కారణంగా కొంతమంది విద్యార్థులు అనారోగ్యానికి గురై ఇంటి బాట పట్టిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని వివరించారు. విద్యార్థులు కడుపునిండా భోజనం లేక ఇబ్బంది పడుతున్న దుస్థితి నెలకొందని,. వెంటనే చర్యలు తీసుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, యువమోర్చా నాయకుడు కె. మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

*నూతనకల్.. అక్టోబర్ 23 ప్రభాతవార్త..*



. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు జటంగి శ్రీశైలం అన్నారు గురువారం మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో మాట్లాడుతూ గత పది సంవత్సరాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించిన మాజీ ఎమ్మెల్యే పై కాంగ్రెస్ పార్టీ నాయకులు బూతు పదజాలంతో దూషించడం సరికాదని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్



*తుంగతుర్తి. అక్టోబర్ 23. ప్రభాతవార్త..*

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పైకాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గాన్ని 10 సంవత్సరాలు అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్.గాదరి కిషోర్ కుమార్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దూషించడం సరికాదని తమ తమ ఊర్లలో వార్డు మెంబర్ కూడా గెలవలేని వాళ్లు కూడా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలని మండిపడ్డారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాజీ మంత్రులు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కేటీఆర్ , హరీష్ రావులపై పరుష పదజాలంతో ఇష్టానుసారం మాట్లాడేదాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మీడియా సమావేశం ద్వారా ఆయన పద్ధతిలోనే ఖండించారని గతంలో చామల కిరణ్ కుమార్ రెడ్డి జడ్పిటిసి గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసింది నిజం కాదా... వంకాయ గుర్తు వచ్చింది నిజం కాదా... 100 ఓట్లు వచ్చింది నిజామా కాదా అని ప్రశ్నించారు. గాదరి కిషోర్ ను విమర్శిస్తే కాంగ్రెస్ అధిష్టానం పదవులు ఇస్తుందని, సోషల్ మీడియా ద్వారా గుర్తింపు పొందుతారని భ్రమలో ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులకు ,బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరని బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా అన్నిటికి సిద్ధంగానే ఉన్నారని దాడులకు ప్రతి దాడులు చర్యలకు ప్రతి చర్యలు కచ్చితంగా ఉంటాయని తస్మా జాగ్రత్త అని హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా గాదరి కిషోర్ పై దుర్భాషలడిన వ్యక్తులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు గుడిపాటి వీరయ్య, గడ్డం సోమేష్, చింతకుంట్ల సురేష్, బొజ్జ సాయికిరణ్, బొంకురి శ్రీనివాస్, కొండగడుపుల వెంకటేష్, బొంకురి మధు, తడకమళ్ళ రవికుమార్ మల్లికార్జున్ , బొంకూరి సాయి, తడకమళ్ళ రవికుమార్ మధు, కడియం గోపి, పోతరాజు భాను, పోతరాజు మహేష్, బొంకురి ప్రసాద్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

*మధిరాల /అక్టోబర్ 23:ప్రభాత వార్త:*

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల ముప్పు నివారణలో పోలీసుల పాత్ర వాటికి దూరంగా ఎలా ఉండాలి అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వీరన్నమాట్లాడుతూ విద్యార్థులు సమాజంపట్లఅవగాహనా కలిగివుండాలని ఉన్నత చదవులు చదివి ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది జరీనా సల్మాన్ ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు

## నిరుపేదల అభ్యున్నతి ప్రజా ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే మందుల సామేల్

*మద్దిరాల /అక్టోబర్23: ప్రభాతవార్త:*



నిరుపేదల అభ్యున్నతి ప్రజా ప్రభుత్వ ద్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు గురువారం మండల పరిధిలోని చిన్న నేమిలా గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిరుపేదలకు అండగా నిలిచిందని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలా మల్లు యాదవ్ కుతుబుద్దిన్ ముజీబ్ రెహ్మాన్ బొబ్బిలి వెంకన్న అనంతుల మల్లయ్య సుంచు విజయ్ వెంకన్న పచ్చపాల సుమతి వెంకన్న కొమ్ము అంజయ్య శ్రీనివాస్ ఉపేందర్ రావు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోండి

*పెన్ పహాడ్, అక్టోబర్ 23 (ప్రభాతవార్త )*



గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మంత్రివర్యులు నలమంద ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఈ నెల 25 న హుజుర్నగర్ లో జరిగే జాబ్ మేళా ను పెన్ పహాడ్ మండల నిరుద్యోగులు వినియోగించు కోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూముల సురేష్ రావు కోరారు. గురువారం మండల కేంద్రంలో వార్త రిపోర్టర్ తో మాట్లాడుతూ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా జాబ్ మేళ హుజుర్నగర్ లో సింగరేణి కాలరీస్ లిమిటెడ్ మరియు తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ ంజ్ సహకారంతో 250 ప్రైవేట్ సంస్థ ల తో 2000 నుండి 5000 మందికి ఉద్యోగఅవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పాస్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్ పీజీ ఫార్మసీ చదివిన వారు, 18 నుండి 40 సంవత్సరాల వారు అర్హులు అని తెలిపినారు 25 అక్టోబర్ రోజున పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ హుజుర్నగర్ లో హాజరు కావాలని కోరారు, నిరుద్యోగుల కొరకు ఉచిత బస్సు సౌకర్యం, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ ఉన్నాయని వారు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*నాగారం అక్టోబర్ 23 ప్రభాతవార్త.*



హుజూర్‌నగర్‌లో ఈనెల-25న నిర్వహించే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చే సుకోవాలని స్థానిక తహసీల్దార్ హరికిశోర్‌శర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో యువకులకు జాబ్ మేళాపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర మంత్రి ఉత్త మ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలో సింగరేణి కాలరీస్ కమిటీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ేంజ్ సహకారంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో 150 ప్రైవేటు సంస్థల ద్వారా 5వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్, పీజీ, ఫార్మసీ పూర్తి చేసి 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ క్యూఆర్ స్కాన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్హత నైపుణ్యత నుంచి ఉపాధి లేక ఉద్యోగం కోసం ఎదురుచూసే ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మారయ్య, ఆర్ఐ బాబా, సీనియర్ అసిస్టెంట్ షఫీ, జీపీవో వెంకన్న, రెవెన్యూ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు

## అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా

*తుంగతుర్తి. అక్టోబర్ 23. ప్రభాతవావ్తిద్యుత్*



సరఫరాలో అంతరాయం కలగకుండా నిరంతరం సరఫరా చేయాలనే లక్ష్యంతో బస్తీబాట నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విద్యుత్ సమస్యలు గుర్తించి పరిష్కరించి మాట్లాడుతూ ఇక మీదట ప్రతి మంగళ, గురు, శని వారాలు బస్తీబాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో లైన్మెన్ రాజకుమార్ , శేఖర్. జిలాని. హెల్పర్లు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ను అడ్డుకుంటే ఖబద్దార్

*జాజిరెడ్డిగూడెం అక్టోబర్23(ప్రభాత వార్త )*

తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ను కాంగ్రెస్ నాయకులు విమర్శించడం చాలా సిగ్గు చేటని గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ యస్ మండల కార్యదర్శి జీడీ సుందర్ విమర్శించారు. కెసిఆర్ సంక్షేమ పథకాలను పది సంవత్సరాలు ప్రతి ఇంటికి చేర్చిన కార్యశిలి కిషోర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే ను పరుశ పదజాలంతో విమర్శలు చేస్తే మా కార్యకర్తలు ఊరుకోరాని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జీడీ లక్ష్మణ్, కోడెబోయిన నర్సయ్య, యూత్ నాయకులు జీడీ రమేష్ నోముల రమేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## గాదరి కిషోర్ ను తుంగతుర్తిలో తిరగనివ్వం

*తుంగతుర్తి . అక్టోబర్ 23.ప్రభాతవార్త*



సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తుంగతుర్తి మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ భవన్లో గాదరి కిషోర్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మంత్రులపై చేసిన వ్యాఖ్యలు సరికాని మండిపడ్డారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి అవినీతికి పాల్పడ్డ బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టారని ఎద్దేవ చేశారు. తమ పార్టీపై ,నాయకులపై అవాకులు చేవాకులు పేలితే గాదరి కిషోర్ ను తుంగతుర్తిలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల మృతి అనాథలుగా మారిన పిల్లలు

*తుంగతుర్తి. అక్టోబర్ 23..ప్రభాతవార్త*

అనాథలుగా మారిన పిల్లలు. నాలుగు సంవత్సరాల క్రితం తల్లి, నేడు తండ్రి మరణంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. అమ్మానాన్నలిద్దరు కన్నుమూయడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. ఈ విషాదకర సంఘటన మండల పరిధిలోని వెంపటి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక గ్రామస్తుల కథనం ప్రకారం.. వెంపటి గ్రామానికి చెందిన బొజ్జ మహేష్ (30), భార్య లావణ్య(24), వారి పిల్లలు వరుణ్ (14), వర్షిత(6) ఉన్నారు. స్థానిక గ్రామంలో ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అలా సాఫీగా వారి జీవనం కొనసాగుతున్న తరుణంలో మహేష్ భార్య లావణ్య అనారోగ్యంతో బాధపడుతూ నాలుగు సంవత్సరాల క్రితం ఆమె మృతిచెందింది. మహేష్ కూడా అనారోగ్యంతో బాధపడుతూ.. భార్య మృతి చెందిన బాధతో మృతి చెందాడు. దీంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు. దాతలు, ప్రభుత్వం, చిన్నారులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

# యంగ్ ఇండియా పాఠశాల హద్దుల ప్రతిపాదనలను సమర్పించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి.

మిర్యాలగూడ అక్టోబర్ 23 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆధునిక సాంకేతికతతో అధునాతన సౌకర్యాలతో ప్రభుత్వ విద్యను అందించేందుకు ప్రతిష్టాత్మంగా చేపడుతున్న ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి గుర్తించిన స్థలంలో సరిహద్దులు నిర్ధారించి ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలోని జప్తి వీరప్ప గూడెం శివారులో పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదించిన సర్వే నెంబర్ 214 లో గల 25 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల భవనాల నిర్మాణం చేపట్టేందుకు గాను సరిహద్దులను నిర్ధారించి మ్యాప్ తో సహా పంపించాలన్నారు. భవన నిర్మాణంలో భాగంగా తరగతి గదులు, వసతి గృహం, డార్మెటరీ, గ్రంథాలయం, ప్రయోగశాల ఆటస్థలం



ఆడిటోరియం తదితర అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణాల మ్యాపులను వెంటనే పంపించాలన్నారు. ఆమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలెపాటి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ పవన్ , తహశీల్దార్ శ్రీరాముల సురేష్ తదితరులున్నారు.

# నేల రాలిన రైతు ఆశలు

వేములపల్లి అక్టోబర్ 23 ప్రభాత వార్త

వేములపల్లి మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గాలికి దెబ్బతిన్న పంటలను తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పలు గ్రామాలు వేములపల్లి, మొల్కపట్నం, సల్కు నూర్, శెట్టిపాలెం, బుగ్గబా యిగూడెం., పరిశీలించగా ఉమ్మడి మండలంలో సుమారు.1000. వెయ్యి ఎకరాలు. అకాల వర్షాలకు. కిందపడి దెబ్బ తిన్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎకరానికి సుమారు 40000 రూపాయలు పెట్టుబడి పెట్టి పది పదిహేను రోజుల్లో పంట చేతికి వచ్చే తరుణంలో ఇటీవల కురుస్తున్నటువంటి వర్షాలకు గాలికి వరి పంట పొలాలు కిందపడి రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. కవులు రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది. ప్రైవేట్ అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో నష్టపోవడంతో అప్పుల పాలైన రైతులు తీవ్రమైన ఆందోళన ఆవేదనతో ప్రభుత్వం సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం కదిలి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000. వేల రూపాయల నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదురు గోవర్ధన, రైతుసంఘం మండల కార్యదర్శి పాల్వాయి రామ్ రెడ్డి, రైతు సంఘం నాయకులు కోడి రెక్క



వెంకన్న, పుట్టల సైదులు ,చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, వడ్డగాని సైదులు ,దొంగరి కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు 5 లక్షలు అందజేసిన సిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వేములపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్తవేములపల్లి



మండల కేంద్రంలో గత నెల సాగర్ ఎడమ కాలువలో వినాయకుని నిమజ్జనం చేసి ఆగి కాళ్లు కడుక్కుంటున్న సమయంలో చిన్నారి యొక్క తండ్రి అన్న ఇద్దరు సాగర్ ఎడమ కాలువలో మృతిచెందిన సంఘటన తెలిసిందే. ఈ క్రమంలో గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా అనాథగా మారిన బాలిక మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యను అనుసరిస్తున్న పున్న నిత్య కు ప్రభుత్వం అందించిన రూ. 5 లక్షల చెక్కును వేములపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను అన్నను కోల్పోయి అనాథ బాలికతో మాట్లాడి వారి విద్య, జీవన విధానం తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తున్నామని అన్నారు. కష్టపడి చదివి జీవితంలో నిలదొక్కుకోవాలని, పలువురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. చెడు ఆలోచనలు చేయవద్దని, మంచి మార్గాల్లో పయనించాలని సూచించారు. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని బాలికకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మండల తాసిల్దార్ హేమలత, మాడుగులపల్లి మండల తాసిల్దార్, డిటి కోటేశ్వరి, ఆర్ఐలు, జిపిఓలో, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్డేట్ చేయాలి

. నార్కట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 23



నార్కెట్ పల్లి మండలం, చౌడంపల్లి వద్ద ఉన్న వరమహాలక్ష్మి జిన్నింగ్ మిల్లును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సందర్శించారు. నల్గొండ జిల్లాలో ఈ వానాకాలం పత్తి ఉత్పత్తి, జిన్నింగ్ మిల్లులు, అమ్మకాలు, తదితర విషయాలను ముందుగా వ్యవసాయ శాఖ జిల్లా అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23 లక్షల పత్తి రైతులు ఉన్నారని ,నల్గొండ జిల్లాలో 2.77 లక్షల మంది పత్తి రైతులున్నట్లు సమాచారం ఉందని డైరెక్టర్ తెలిపారు. అయితే పత్తి అమ్మకాలకు ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉన్నందున తప్పనిసరిగా పత్తి రైతుల చరవాణి నంబర్లు అప్డేట్ చేయాల్సి ఉందని అన్నారు. జిల్లా లోని పత్తి రైతుల మొబైల్ నెంబర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని చెప్పారు. అలాగే జిన్నింగ్ మిల్లులు డాష్ బోర్డు నిర్వహించాలని, రోజు వారిగా ఎంతమంది రైతులు పత్తిని మిల్లులకు తీసుకొస్తున్న వివరాలు, అలాగే రాబోయే వారం రోజుల్లో మిల్లులకు వచ్చే పత్తి రైతుల వివరాలన్నిటిని నమోదు చేయాలన్నారు. చరవాణి అప్డేట్ చేసిన రైతు ఆధార్ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలన్నింటిని ఆటోమేటిక్ గా సాఫ్ట్ వేర్ లో అప్డేట్ అయ్యే విధంగా సీసీఐ సాఫ్ట్ వేర్ ను రూపొందించడం జరిగిందని, అందువల్ల పత్తి రైతుల వివరాలన్నీ అప్డేట్ చేయాలని చెప్పారు. అలాగే వ్యవసాయ శాఖ తరఫున ఒక వ్యవసాయ అధికారిని అన్ని జిన్నింగ్ మిల్లుల వద్ద నియమించాలని, ఏదైనా కారణం చేత మిల్లుకు పత్తి వచ్చిన రోజు కొనుగోలు చేయనట్లయితే మరుసటి రోజు లేదా రెండవ రోజు రైతు అక్కడే ఉండి అమ్ముకునేందుకు వీలుగా వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు . ఈ సందర్భంగా ఆయన వరమహాలక్ష్మి కాటన్ మిల్లుకు పత్తి తీసుకువచ్చిన రైతులతో ముఖాముఖి మాట్లాడారు.సూచించారు . కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ సంబంధిత సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుండి చర్యలు

భువనగిరి, అక్టోబర్ 23 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో ఉద్యోగులు, ప్రజల వినతులు స్వీకరించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలనే ధోరణిలో కలెక్టర్ స్పందించి, పలువురు బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకున్నారు.చౌటుప్పల్లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఆఫీస్ సబ్ఆర్డినేట్గా పనిచేస్తున్న జాహెదా బేగం మూడు నెలలుగా జీతం అందలేదని వినతి ఇవ్వడంతో, కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులను పిలిచి జీతం విడుదల చేయాలని ఆదేశించారు.అదేవిధంగా, జిల్లాలో టిస్వాన్ ద్వారా పనిచేస్తున్న ఆరుగురు సిబ్బందికి ఐదు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని సిబ్బంది వినతి ఇవ్వడంతో, కలెక్టర్ రాష్ట్ర స్థాయి అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి వెంటనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో యాదాద్రి వైన్స్ పర్మిట్ రూమ్ రెండు వైపులా దారి ఉన్నందున స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు వినతి ఇచ్చారు. దీనిపై కలెక్టర్ వెంటనే ఎక్సైజ్ అధికారులకు ఫోన్ చేసి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆలేరు మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో 8వ తరగతిలో సీటు ఇవ్వాలని కందుల రాజు అనే వ్యక్తి వినతి ఇవ్వడంతో, కలెక్టర్ వెంటనే సంబంధిత ప్రిన్సిపల్కి ఆదేశాలు జారీ చేసి వెంటనే అడ్మిషన్ ఇవ్వాలని సూచించారు.ఇక ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులు కూడా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో, ఆయన రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి తక్షణమే వేతనాలు విడుదల చేయాలని ఆదేశించారు.ప్రతి వినతిని గమనించి తక్షణ స్పందన ఇచ్చిన కలెక్టర్ ధోరణి ప్రజల్లో ప్రశంసలు పొందింది. జిల్లా ప్రజల సమస్యలపై ఇంత సత్వర చర్యలు తీసుకోవడం విశేషంగా నిలిచింది.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్



నెక్కొండ, అక్టోబర్ 23, ప్రభాతవార్త

నెక్కొండ మండలం మైబునాయక్ తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాదావత్ రవి అనారోగ్యంతో మృతి చెందగా నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్‌లు మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ దూదిమెట్ల కొమరయ్య, మాజీ ఎంపీటీసీ బాధావత్ రవి, గ్రామ శాఖ అధ్యక్షులు సోమ్లా నాయక్, రెడ్లవాడ మాజీ సర్పంచ్ హేమ్లనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ప్రారంభమైన అయ్యప్ప దీక్షలు

కారేపల్లి అక్టోబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రమైనకారేపల్లి గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలోని కమ్యూనిటీ హాల్ లో గురువారం అయ్యప్ప దీక్షాదారులు పీఠం ఏర్పాటు చేసి మండల దీక్షను ప్రారంభించారు. 27 మంది అయ్యప్ప భక్తులు అయ్యప్ప మాలలు ధరించి పీఠం వద్ద పూజా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగసాయి గురు స్వాములు గుగులోత్ రాందాస్, కేతిమాల శీను,సంగు సాయి, పాలిక శ్రీను తదితరులు పాల్గొన్నారు.అయ్యప్ప స్వామి పీఠానికి వంట సామాగ్రి వితర కారేపల్లి గంగమ్మ తల్లి ఆలయసమీపంలోని కమ్యూనిటీ హాల్లో కారేపల్లి అయ్యప్ప భక్త బృందం ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పీఠం లో స్వాములకు నిత్య అన్నదానానికి అవసరమైన వంట సామాగ్రిని దాతలు గురువారం వితరణ చేశారు దాతలు అప్పుల శేఖర్ లక్ష్మి ్మ, కొరుప్రోలు శ్రీ రామారావుసునంద, మొరిశెట్టి శంకర్ నారాయణ, సంద్రు సుధీర్, చిక్క శ్రీనివాస్ త్రివేణి, ఖమ్మం శ్రీ సాయి బాలాజీ మెడికల్, సాయి లక్ష్మి ్మ మెడికల్స్, మహేశ్వర మెడికల్స్, ఇల్లందు యతేంద్రనాథ్ నీలిమ లు స్వప్, డెకిషలు ఇతర వంటకు అవసరమైన సామాన్లు అందించారు. కారేపల్లి హాతి ఎలక్ట్రికల్స్ ముఖీమ్ అబ్దుల్, ఒరుగంటి రాజు లు 10 కుర్చీలను వితరణ చేశారు.

## ముచ్చర్ల చెక్ పోస్ట్ లో పత్తి తేమ మిషన్ ఏర్పాటు




కారేపల్లి: అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఇల్లందు మార్కెట్ కమిటీ పరిధిలోని ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద పత్తి తేమ శాతం కొలుచు మిషన్ ఏర్పాటు చేసినట్లు ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి పత్తి రైతుల సౌకర్యార్థం ముచ్చర్ల చెక్ పోస్ట్ నందు ఏర్పాటు చేసిన మార్చర్ మీటర్ ను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ లో పత్తి అమ్మటానికి వెళ్ళు రైతులు పత్తి తేమ శాతంను ముచ్చర్ల చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేసుకోవచ్చన్నారు. తేమ శాతం వచ్చిన తర్వాతనే సిసిఐ కేంద్రానికి పత్తిని తీసుకువెళ్లాలని ఆయన కోరారు.

## కేజీబీవీని సందర్శించిన తహసిల్దార్

కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:



పాత లింగాల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల యాన్ని తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ గురువారం సందర్శించారు. స్టాక్ రి జి స్ట ర్ ల ను పర్యవేక్షి ం చారు. విద్యాల యం పరిసరాల పరిశుభ్ర తను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి భోజనం చేసి మెనూ అమలును పరిశీ లించారు.ఈ కార్యక్రమంలో ఆ విద్యాల యం స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి, పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి




నర్సంపేట, అక్టోబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.రామకృష్ణ తెలిపారు. వరంగల్ ఓసీటీ మైదానంలోని బుధవారం నిర్వహించిన 69వ ఎస్‌జీఎఫ్ఐ ఉమ్మడి జిల్లా స్థాయి బేస్‌బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నర్సంపేట 9వ తరగతిలో చదువుతున్న విద్యార్థులు అండర్-14, అండర్-17 బాలుర విభాగంలో జీ.అజయ్, వీ.నాగరాజు ఎంపికయ్యారు. ఇట్టి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకరయ్య, యూసుఫ్, రామకృష్ణ, రాజేష్, ఖాజాపాషా, సురేందర్, చంద్రమోహన్, మానస, కౌసల్య తదితర విద్యార్థులు అభినందించారు.

## అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరు



దుగ్గొండి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

అక్రమ అరెస్టులతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని బీసీల హక్కులు సాధించేంతవరకు పోరాటం కొనసాగుతుందని జిల్లా యూత్ అధ్యక్షుడు కదారి సురేష్‌యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై గవర్నర్ అలసత్వాన్ని నిరసిస్తూ తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కదారి సురేష్ యాదవ్, దుగ్గొండి మండల బీసీ జేఏసీ చైర్మన్ బండారు ప్రకాష్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం దుగ్గొండి మండల అధ్యక్షుడు పొన్నాల మహిపాల్ లను దుగ్గొండి మండలంలోని వారి నివాసాల వద్ద ఉదయం ఆరు గంటలకు అరెస్టు చేసి దుగ్గొండి మండల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా కదారి సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఇటువంటి అక్రమ అరెస్టులకు భయపడకుండా తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ నిర్వహించబోయే ప్రతి కార్యక్రమాలకు బీసీ లు చురుకుగా పాల్గొని 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు తమ పోరాటాలు ఆపబోమని తెలిపారు. ఇక ముందు జరగబోయే కార్యక్రమాలకు రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపుమేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు, బిసి జెఎసి చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీలు అందరూ ఐకమత్యంతో పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమం



కామేపల్లి, అక్టోబర్ 23 ప్రభాతవార్త:

పింజరమడుగు గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య,పశు సమర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.శ్రీనివాసరావు పర్యవేక్షి ంచారు. పాడి రైతులకు గాలికుంటు టీకాల ప్రాధాన్యత ను వివరించారు. జిల్లా పశు వ్యాధి నిర్ధారణ అధికారి డాక్టర్ అరుణ వారి బృందం గేదెలు,ఆవుల నుండి ముంద స్తుగా రక్త నమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.నాగులు, ట్రైనీ డాక్టర్లు,సిబ్బంది రాంబాబు, శిరీష, వంశీ, జానీ, ధర్మ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



తుర్కపల్లి, అక్టోబర్ 23, ప్రభాతవార్త:

ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో జాతీయ గాలికుంటు నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలికుంటు నివారణ వ్యాధి టీకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో గాలికుంటు వ్యాధి సోకడం వలన పశువుల్లో పాల ఉత్పత్తి తగ్గిపోవడం అబార్షన్ కావడం జరుగుతుందని అన్నారు. రైతులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దత్తాయి పెళ్లి డాక్టర్ రామారావు ఎస్ శేఖర్,ఎల్ ఎస్ ఏ రాఘవేందర్,ఎండి శంషుద్దీన్ ,గోపాలమిత్రలు ఎన్ వీరు,తలారి బాలేష్, రైతులు పాల్గొన్నారు.

## నేర విధానాలు మారాయి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ భాస్కరరావు



యాదగిరిగుట్ట అక్టోబర్ 23,ప్రభాతవార్త :

ఆధునిక సాంకేతిక యుగంలో నేర ప్రవృత్తి మారింది.కొత్త కొత్త పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారు.ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నేరస్తుల మోసాలకు బలికాకుండా స్వీయరక్షణ పెంపొందించుకోవాలని యాదగిరిగుట్ట సీఐ భాస్కరరావు సూచించారు.యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పెద్ద కందుకూరు గ్రామంలో గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ సిబ్బందితో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలకు సీసీ కెమెరాల యొక్క విశిష్టతను చైన్ స్నాచింగ్ గురించి,సైబర్ క్రైమ్ గురించి అవగాహన కలిగించి సోషల్ మీడియా వల్ల జరుగుతున్న ఫ్రాడ్స్ మరియు డిజిటల్ అరెస్ట్ గురించి అవగాహన సదస్సు నిర్వహించి అట్టి ఫ్రాడ్స్ బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేసి,గ్రామ యువకులు విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి ఇలాంటి సంఘటనలు జరిగినచో పోలీసు వారికి సమాచారం ఎలా ఇవ్వాలి అని 112 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగింది.

## తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి



యాదగిరిగుట్ట,అక్టోబర్23,ప్రభాతవార్త:

మాసాయిపేట గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జెడ్పి సీఈవో శోభారాణి గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది ని ఆదేశించారు. గురువారం మాసాయిపేట గ్రామాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి గ్రామంలోని ప్రాథమిక అంగన్వాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలోని స్టాకును పరిశీలించారు.పిల్లలతో, ఉపాధ్యాయులతో మాట్లాడారు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు యాదగిరిగుట్ట లోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. సంతోషం వ్యక్తం చేశారు.

## వెలిమినేడు ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం

చిట్యాల రూరల్, అక్టోబర్ , ప్రభాతవార్త :





చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు బుట్టి పురుషోత్తం సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యూనియన్ బలోపేతం కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండెపూరి చంద్రయ్య, ఉపాధ్యక్షుడు కూరాకుల కృష్ణ, సహాయ కార్యదర్శి అంతటి సురేష్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గడ్డం సత్తిరెడ్డి, బద్దుల శేఖర్, గోలి గణేష్, గోలి మల్లేష్, ఏడుకొండలు, మిర్యాల అయిలయ్య, ఓర్సు రామ స్వామి, తాటికొండ బక్కయ్య, ఏర్పుల ఉపేందర్, బుట్టి శ్రీను, రూపని మహేష్, ఆవుల రామకృష్ణ, బద్దుల కిరణ్, దేశగోని అనిల్, యశ్వంత్, కందటి భాస్కర్ రెడ్డి, సుర్కంటి బాబురెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

## ఎం.ఎస్.ఎం.ఈ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎం జి యు ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ.

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 23



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల వేదికగా “మహిళా వ్యాపారవేత్తలు నైపుణ్యాల పెంపు చిన్న తరహా సమూహాల నుండి సుస్థిరమైన వ్యాపారాలు “ అంశంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వక్తలుగా ఎం ఎస్ ఎం ఈ మంత్రిత్వ శాఖ హైదరాబాద్ అలీఫ్ ఇంక్యుబేషన్ సెంటర్ మేనేజర్ నవీన్ కృష్ణ, సత్యనారాయణ, వెంకటేశులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నవీన్ కృష్ణ మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన భారత దేశంలో వ్యాపారానికి సైతం అనేక అవకాశాలు ఉన్నట్లు పరిశీలన ద్వారా సమగ్రమైన పరిశోధనతో అవకాశాలను పొందవచ్చు అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తమ సృజన శక్తితో సమాజ హితమైన ప్రయోగాలతో ఉత్పత్తులను సమాజానికి అందించడం,తద్వారా వ్యాపారవేత్తలుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా సిహెచ్ సుధారాణి మరియు అర్జంట్ ప్రొఫెసర్ డా సాంబశివరావు, విభాగ అధిపతులు డా జయంతి, మోనిక, మారేశ్వర్, ఇంజనీరింగ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి!!





**చిట్యాల రూరల్, అక్టోబర్ , ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వి నియోగం చేసుకోవాలని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు ఆయన బుధవారం ప్రారంభించారు. రైతులకు టార్పాలిన్ పట్టలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సీజన్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చూస్తున్నామన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. దళారులకు విక్రయించి రైతులు మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు అద్దెల లింగారెడ్డి, వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ సర్పంచ్‌లు నారగోని దుర్గయ్య, సామిడి మోహన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు పిశాటి బీష్మారెడ్డి, ఏదుళ్ల అజిత్ రెడ్డి, మామిడి శ్రీరాములు, టేకుల కవితఅంజిరెడ్డి, ఏఈవోలు వాసుదేవారెడ్డి, కృష్ణకుమారి, సీఈవో బొంతల రాజిరెడ్డి, పీపీసీ ఇంచార్జీ తుమ్మల లక్ష్మారెడ్డి, రైతులు అందె రాములు, ఆవుల అంజయ్య, సామ రాంరెడ్డి, మేడి కృష్ణయ్య, తుమ్మల వెంకట్ రెడ్డి, అంతటి సత్తయ్య, సింగిరెడ్డి ప్రతాపరెడ్డి, బిల్లపాటి రోషిరెడ్డి, గోలి శంకరయ్య, మేడి లక్ష్మయ్య, ముద్దం వెంకన్న, అందె చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సంప్రదాయంలో అలరించిన దంపతులు..

### వైరల్ గా మారిన పెండ్లి రోజు వేడుక వీడియో

**మిర్యాలగూడ, అక్టోబర్ 23,( ప్రభాతవార్త ):** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి వినూత్న ఒరవడితో ప్రజలను ఆకర్షిస్తున్నారు. ఇటీవల తన కొడుకు పెండ్లి రెసిప్షన్ రద్దు చేసి దాని ఖర్చు కోసం వెచ్చించిన రూ. 2 కోట్లను రైతుసోదరుల ఎరువుల సరఫరా కోసం వినియోగించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి అందజేసి వార్తల్లో నిలిచాడు. తాజాగాగురువారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి, మాధవి దంపతులు 31వసంతాలు పూర్తి చేసుకొని 32వ వసంతం లోకి చేరుకున్నారు. తమ పెళ్లిరోజు వేడుకలను వినూత్న రీతిలో ఉండాలని కోరుకున్న దంపతులు ఆదివాసి గూడెంలో వారి సంప్రదాయ రీతిలో వస్త్రాలు ధరించి జరుపుకొన్నట్లు గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా ఓ వీడియో చెక్కర్లు కొట్టింది. ఎమ్మెల్యే పెండ్లి రోజు వేడుకల వీడియో ఇప్పుడు వైరల్ గా మారింది. సామాజిక సేవతో అత్యంత ప్రజాదరణ పొంది, ఆపై ప్రజా నాయకుడిగా గెలుపొందిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ప్రజా సంక్షేమం కోసం సొంత ఖర్చు లతో పలు సామాజిక సేవా



కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. సమాజసేవకు విలువనిచ్చే ఎమ్మెల్యే కష్టసుఖాలలో తన వెన్నంటే నడిచిన జీవిత భాగస్వామి మాధవి ముచ్చట తీర్చేందుకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి అడవి బాట పట్టారు. విశాఖ సమీపంలోని అరకు ఏజెన్సీ ప్రాంతం లో ఆదివాసీలగూడెంలో పెళ్లిరోజు వేడుకలు వారి సాంప్రదాయ రీతిలో జరుపుకుని మరో సారి వార్తల్లో కెక్కారు. ఎమ్మెల్యే తమ ప్రాంతానికి రావడం పట్ల గిరిజనులు భేరీ చప్పుల్ల నడుమ సాంప్రదాయ రీతిలో నృత్యాలు చేస్తూ వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం తమ ఆచార సాంప్రదాయరీతిలో అలంకరించగ ఎమ్మెల్యే దంపతులు సాంప్రదాయ నృత్యం చేసి అలరించగా సోషల్ మీడియాలో వీడియో వైరల్ గా మారింది.

## కార్తీకమాస ఉత్సవాలు ప్రారంభం ఆకాశదీపం ఏర్పాటు

నార్కెట్పల్లి ప్రభాతవార్త అక్టోబర్ 23



హరిహరులకు ప్రీతిపాత్రమైనటువంటి పవిత్ర కార్తీక మాస ప్రారంభం సందర్భంగా కార్తీకమాస ఉత్సవాలను ప్రతి ఆలయంలో కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు కార్యక్రమాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో ఆకాశదీపాన్ని ఏర్పాటు చేశారు అర్చకులు కారంపొడి వేనాచార్యులు ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆకాశ దీపాన్ని ఆరోహణ చేశారు భక్తులు ఆకాశదీపానికి నమస్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్,మాజీ చైర్మన్ పసునూరి పాండురంగయ్య, ఐతరాజు రమేష్,దుబ్బాక శ్రీధర్, కొప్పు నరసింహ, దోసపాటి రఘు, బెల్లి దశరథ, దోసపాటి విశాలాక్షి , పాశం భారతమ్మ,గర్రె కళావతి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 23:




స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల ఐక్యుఏసి మరియు ఈ డి సి విభాగాల ఆధ్వర్యంలో గురువారం ఖి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ అవగాహన కార్యక్రమం భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారి సహకారంతో నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక మాట్లాడుతూ ఉత్సాహంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ సంస్థ చేపడుతున్న వివిధ శిక్షణ కోసమై దరఖాస్తులు చేసుకొని శిక్షణ పొంది స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలన్నారు. అనంతరం ముఖ్య అతిథి శ్రీ తవుడు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ స్వయం ఉపాధి విషయాల పైఅవగాహన కల్పించారు. బ్యాంకింగ్ రంగంలో సైబర్ క్రైమ్ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆర్డినేటర్ డాక్టర్ డి నవీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా , సంపత్, జీవవేణి భాస్కర్,రమేష్,భావన, భారతి, శేఖర్, శ్రీధర్, శ్రీకాంత్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు